# సరళరేఖ




-వి. ఎస్. సుందరి

నల్లని మేఘాలు ఆకాశాన్ని అలుముకున్నాయి. [illegible] చూస్తుంటే నిశిరాత్రిలా చీకటిగా ఉంది. చెట్లు నిశ్చలంగా నిలబడి ఉన్నాయి. తుఫానుకు ముందులా ప్రకృతి ప్రశాంతంగా ఉంది. జాజి పందిరి నానుకుని ప్రకృతిని తిలకిస్తూ పరధ్యానంగా నిలబడింది రేణుక. చల్లని నీటి తుంపరలు ఆమె వదనాన్ని స్పృశించి ఆ లోకంలోకి తీసుకువచ్చాయి. [illegible] తుంపర పెద్దదైంది. [illegible] కుండపోతగా వర్షం [illegible] ఆకాశం వైపు [illegible] తనతో పోలుస్తుంది. ఆ [illegible] ఉంది తన [illegible] లానే తన కన్నులు వర్షిస్తున్నాయి. [illegible] 'కలువ నారాయణుడు [illegible]!' [illegible] కాని, అది కేవలం చల్లగా ఉన్న వారికి [illegible] వచనాలేమో! అవును, [illegible] చల్లగా ఉంటేనే అందరికీ



కనుమా
సెంటు రకములు
① మనోరంజితం ④ లండన్ నైట్
② పారిజాతం ⑤ ఫ్లాన్సీబుకే
③ లండన్ బుకే ⑥ మరికోలుందు
కనుమా అరోమాటిక్స్ 85, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3
ఏజంట్లు: దుర్గా ప్రసాద్ ఏజన్సీస్, గాంధీనగరం, విజయవాడ-3.
Chari-KA-2


రామతీర్థ బ్రాహ్మి ఆయిల్
స్పెషల్ నం. 1 రిజిస్టర్డు
చుండ్రు, జుట్టు రాలిపోవుటను నివారించే ఒక అమూల్యమైన ఓషధీకృతమైన తలనూనె. ఇది విలువయైన అనేక దినుసులతో శాస్త్రీయంగా తయారు చెయ్యబడినది. మెదడును చల్లబరచి, ఆరోగ్యాన్ని అభివృద్ధి పరచి, సుఖనిద్ర నిస్తుంది. శరీర మర్దనకు మిక్కిలి ఉత్తమమైనది. ప్రతివారికి అన్ని ఋతువులలోను ఉపయోగమైనది.
ప్రతిచోటా లభిస్తుంది:
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్ సెంట్రల్ రైల్వే, బొంబాయి-14. ఫోన్: 442899

Fabrics & Designs ఫాబ్రిక్స్ & డిజైన్స్

SRM
ప్రతినెల 100 ఉచిత బహుమానములు
Bofan
శ్రీరామ్ మిల్స్ లిమిటెడ్ వర్ధమాన్ రోడ్, బొంబాయి-18.
AA/53

ఇంటి ద్వారాలు తెరిచి ఉంటాయి" అంది రాధిక.

"మెనీ థాంక్స్, రాధీ! నీ మేలు మరువలేను." కృతజ్ఞతగా చూసింది రేణుక.

"కొత్తగా నేర్చావులే మాటలు కట్టిపెట్టు. ఇదీ ఒక సహాయమే? లోపలికి రా" అంటూ ఆప్యాయంగా తీసుకువెళ్ళింది. పూజా మందిరంలో నున్న పార్వతమ్మ గారి దగ్గరకు తీసుకువెళ్ళి, "అమ్మ" అంది. రేణుక రెండు చేతులూ జోడించింది. "నా ఫ్రెండ్, అమ్మా!" అంది. విషయం తెలుసుకున్న పార్వతమ్మ "చాలా సంతోషం, తల్లీ! భగవంతుడు నీకు తోడ్పడాలి" అన్నారు. ఆమె మీద పూజ్యభావం కలిగింది రేణుకకు. నిరాడంబరంగా, వినయంగా ఉన్న రేణుకను చూడగానే పార్వతమ్మకు ఎంతో అభిమానం కలిగింది.

"రేణూ! ఇంత పెద్ద ఇల్లు ఉంది. నీవు ఇంటి కొరకు ఏ బాధా పడవద్దు. అవుట్ హౌస్ ఎలాగూ ఉంది. అందులో నీవు ఉండవచ్చు. నీకు ఏ విధమైన ఆటంకము ఉండదు" అన్నారు.

"అమ్మా!" అంటూ పార్వతమ్మ పాదాల మీద వాలింది.

"రేణూ! లేమ్మా. పిచ్చిపిల్లా, ఏమి టీ పని?" అని లేవదీసి "రాధీ! ఇల్లు చూపు" అన్నారు. రాధిక రేణుకను చెయ్యిపట్టుకుని తీసుకువెళ్ళింది. కాంపౌండ్‌లో ఒక పక్కగా ఉన్న ఔట్‌హౌస్ దగ్గిరికి వెళ్ళారు. "రేణూ! నేను చెప్పాలనుకున్న మాట అమ్మ చెప్పింది. ఇక నీవు ఇక్కడే ఉండాలి" అంది.

"రాధీ! మీరు దేవతలే. ఇంతవరకూ నేనదమిలెక్కన్న వాళ్ళందరికీ హృదయాలు లేవు. అందరూ అంతే అనుకున్నాను. కాని, నా ఊహ తప్పని ఇప్పుడు తెలుసుకున్నాను." ఏమంటున్నదీ తనకు తెలియక రాధిక చేతులు పట్టుకుంది. "పోనీలే, ఇప్పటికైనా తెలుసుకున్నావుగా, సంతోషించాంలే! నీ కృతజ్ఞతలు చాలుకాని, నన్ను దేవతనుమాత్రం చేయకు! అంతటి ఘనత నాకు ఎక్కడిదీ? నేను దేవతను కాను, నీలాంటి వనితను" నవ్వుగా నవ్వింది రాధిక. తాళం తీసి లోపలికి తీసుకు వెళ్ళింది. ముచ్చటగా మూడు గదులు విశాలంగా ఉన్నాయి. కిటికీలు పెద్దవిగా ఉన్నాయి. తను ఎంత తాపత్రయపడితే ఇంత చక్కని ఇల్లు దొరుకుతుంది?

"బాగుందా?" రాధిక ప్రశ్నించింది.

"'ఊఁ' అంది. అంతలోనే రాధిక తండ్రి శివరామయ్యగారు వచ్చారు. ఆమె రేణుకను పరిచయం చేయటానికి తీసుకువెళ్ళింది. "రేణుక బి. ఎ., నా ఫ్రెండ్, నాన్నా!" అంది. రేణుక నమస్కారం చేసింది. శివరామయ్య గారు కూడా ప్రతి నమస్కారం చేశారు. "ఇక్కడ ఫాక్టరీలో ఇంటర్వ్యూకు వచ్చింది. జాబ్ వచ్చినట్టే" అంది.

"అలాగా, చాలా సంతోషం. నాన్నగారు ఏం చేస్తున్నారు?" సాధారణంగా అడిగారు. "అంత అదృష్టానికి నోచుకోలేదండి. నాకు ఊహ తెలియనప్పుడే ఆయనను కోల్పోయాను. నాకు అమ్మ తప్ప ఈ ప్రపంచంలో ఎవరూ లేరు."

రేణుక అంది. "సో సారీ, నీకు బాధ కలిగించాను" అని. రేణుకతో "అమ్మాయ్! మన అవుట్ హౌస్ బాగు చేయించు. వాళ్ళు అందులో ఉంటారు" అన్నారు శివరామయ్యగారు.

"అలాగే నాన్నా" అని నవ్వుతూ చూసింది.

రేణుక నేత్రాలు కృతజ్ఞతతో నిండుకున్నాయి.

రేణుక ఎంతో ఉత్సాహంగా ఇంటర్వ్యూకు తయారైంది. "రేణూ, గుడ్ లక్!" రాధిక విష్ చేసి పంపింది. రేణుక వెళ్ళి ఆఫీసులో అడుగుపెట్టింది. వెళ్ళిన పది నిమిషాలకు కాల్ వచ్చింది. మెల్లగా లోపలికి వెళ్ళింది. విశాలమైన ఆ గది శుభ్రంగా ఉంది. గది మధ్యగా టేబిల్. దాని వెనకగా ఉన్న కుర్చీలో మానేజర్ కూర్చున్నాడు. "ప్లీజ్, టేక్ యువర్ సీట్" మానేజర్ మూర్తి అన్నాడు.

"థాంక్ యు సర్" అని నిలబడింది.

"మీ సర్టిఫికేట్స్ తెచ్చారా?" రేణుక మౌనంగా తీసి ఇచ్చింది. మానేజర్ అవి తీసుకుని చూసి ఫైల్ చేసుకుని, "రేపటినుండి డ్యూటీకి రండి. టైపిస్ట్ గురించి చాలాకాలంనుండి అనుకోవడమే కాని, ఆ పని అమలులోకి రాలేదు. ఇంతకాలానికి ఈ పోస్ట్ క్రియేట్ అయింది. కాని, మీకు కొంచం వర్క్ ఎక్కువగా ఉండవచ్చు" అన్నాడు.

"ఫర్వాలేదు. పనిలోకి వచ్చిన తరవాత కష్టం అనుకోనకూడదు. నా శక్తివంచన లేకుండా పని చేయటానికి ప్రయత్నిస్తాను" అంది.

"మీ నుండి మేము కోరేది అదే. రేపటినుండి రండి" అన్నాడు. రేణుక సంతోషంగా అక్కడినుండి కదిలింది.

రేణుక రాక గురించి ఎదురుచూస్తున్న రాధిక, రేణును చూసి 'ఏమయింది' అన్నట్లు కళ్ళతోనే ప్రశ్నించింది. "రాధీ! జాబ్ వచ్చింది. రేపే జాయిన్ అవటం" అంది.

"హార్టీ కంగ్రాచులేషన్స్" అభినందించింది. "అమ్మను రమ్మని ఉత్తరం రాయి" వెంటనే అంది. రేణుక ఆనందం ఆ ఇంట్లో అందరూ పంచుకున్నారు. పార్వతమ్మ తియ్యని మిఠాయి చేతిలో పెట్టింది.

రేణుక డ్యూటీలో జాయిన్ అయింది. ఒక విశాలమైన గదిలో ఒక పక్కగా రేణుక సీటు. ఆ గదిలో ఒక డజను మంది గుమాస్తాలు ఉంటారు. తనకు టైప్ చేయటానికి చాలా లెటర్స్ ఉన్నాయి. అన్నీ ఓర్పుతో చేసింది. తన పని పూర్తి అయ్యే సరికి సాయంత్రం అయిదు దాటింది. మధ్యాహ్నం టిఫిన్ తెప్పించుకుంది. ఇంటికి చేరేసరికి ఐదున్నర దాటింది. వడిలిన రేణుక వదనం చూసి "రేణూ! భోజనానికి రాలేదేం? చూడు ఎంత అలిసిపోయావో? మధ్యాహ్నం రావటానికి కుదరదంటే కారేజి పంపుతాను." రాధిక అంది.

"పని చాలా ఉండటం వలన రాలేకపోయాను. అంతే. కారేజి పంపవవసరం లేదు. అంత శ్రమపడకు" అంది నవ్వి.

"నీ కన్నీ శ్రమలాగే కనబడతాయి. పద కాఫీ తాగుదాం"

"నీవు ఇంకా తీసుకోలేదా?"

"నిన్ను వదిలి ఒక్కర్తినీ ఎలా తీసుకుంటాను?" తీసుకువెళ్ళింది. వేడివేడి కాఫీ ఇద్దరూ కలిసి తాగారు.

ఆ రోజు ఆదివారం. రేణుక, రాధిక స్టేషనుకు వెళ్ళారు. ట్రైను ఆగగానే అటూ ఇటూ ఇద్దరూ కంగారుగా తిరిగారు. రేణుక, మెల్లగా దిగుతూన్న తల్లిని చూసి అటు వెళ్ళింది. ముగ్గురూ టాక్సీలో ఇల్లు చేరారు. పార్వతమ్మ ఎంతో ఆదరంగా ఆహ్వానించారు. వారి మంచితనం చూసిన రేణు తల్లి జానకమ్మ ముగ్ధురాలైనారు. ఆ పూటకు వాళ్ళ ఇంట్లో భోజనంచేసినా, మరుసటి దినం నుండి జానకమ్మ—వాళ్ళకని ఇచ్చిన వాటాలో వంట మొదలు పెట్టారు.

ఉదయం వెళ్ళిన రేణుకకు, సాయంత్రం ఆరు గంటలు దాటినా పని తెమిలేది కాదు. తనకు ఇచ్చిన పని పూర్తిగా చేయాలని పట్టుదలతో ఓర్పుగా చేసేది. కొంచం ఆలస్యమైనా పని బాగా చేసే రేణుక అంటే మానేజర్ మూర్తికి ఒక విధమైన గౌరవం కలిగింది. ముభావంగా తన పనేదో చూసుకుని, అనవసరంగా మాట్లాడక మితంగా ఉండే రేణుకు, గర్వం అనే పదం బిరుదుగా ఇచ్చారు మిగిలిన గుమాస్తాలు. ఎవరు ఏ విధంగా ఉన్నా మేనేజరు తనను ఉత్సాహపరుస్తూ, అభిమానించటంతో రేణుక ఎవరి మాటలను పట్టించుకోనకుండా ఉండగలిగేది. ఉదయం వెళ్ళిన రేణుక మధ్యాహ్నం భోజనానికి వచ్చి, తరవాత మరలా గంటలో వెళ్ళి సాయంత్రం ఆరు దాటాక ఇంటికి వచ్చేది. అలిసి ఇంటికి వచ్చిన రేణుకు, తల్లి ఆప్యాయంగా కాఫీ ఇచ్చేది. ఆ తల్లి చల్లని చూపులో రేణు తన శ్రమనంతా మరిచేది. ఇంతలో రాధిక వచ్చేది. ఇద్దరూ కలిసి కాంపౌండ్‌లో పూలమొక్కల మధ్య కూర్చునే వారు. రాధిక అందమైన వదనం తోటలోని పువ్వులతో పోటీ పడేది.

ఒక దినం—"రాధీ! ఈ పువ్వు ఎలా గుంది?" అర విరిసిన గులాబీని చేతుల్లో తీసుకుని అడిగింది. "పువ్వుల రాణీ లాగ ఉంది." రాధిక అంది. "అంటే?" "ఎర్ర గులాబీ ఎంత బాగుంటుంది!" అని, విస్ఫారిన నేత్రాలతో రెప్ప వాల్చక చూస్తూన్న రాధికను చూసి "నీకంటే బాగుంటుందా? ఊహూ, గోపికల మధ్య రాధలాగ నీ ఉండగా నీతో ఏదీ పోటీ చేయలేదు" అంది రేణు. గమ్మత్తుగా నవ్విన రాధికను చూసి పక్కుమంది రేణు. బృందావనం గార్డెన్స్‌ను మించినట్లున్న ఆ తోటను చూస్తూ తన్మయం చెందేవారు.

దినాలు, వారాలు కంటిముందు ఇట్టే గడిచాయి. సంవత్సరం కంటిముందు గిర్రున తిరిగింది. రాధిక ఎమ్. ఎ. ఫైనల్ చదువుతూంది. రేణుక ఆఫీసు పనికి బాగా అలవాటు పడింది. అన్ని పనులూ-తన పని చేస్తూ నేర్చుకుంది. ఏది ఎలా చేయాలో రేణు బాగా తెలుసుకుంది. ఆ దినం పని బాగా ఉండడంతో రాత్రి ఏడు దాటింది. ఫైల్స్, లెటర్స్—అన్నీ మానేజర్ వద్దకు తీసుకు వెళ్ళింది. అలిసిన రేణుకను చూసి, "చాలా ఆలస్యమైంది, పని ఎక్కువైంది కదూ?" నొచ్చుకుంటూ అన్నాడు. బదులుగా చిన్నగా నవ్వింది రేణుక.

"మీకు వచ్చే నెలనుండి జీతం పెంచుతాము. మీరు చేసే పనికి మేము ఇచ్చేజీతం చాలా తక్కువ."

"థాంక్యూ సర్, అంతా మీ దయ." కృతజ్ఞతగా చూసింది.

"నో— నో, అలాగనకండి. అంతా మీ పనిమీద ఆధారపడి ఉంది. ఇంటికి వెళ్ళగలరా?"

"ఆఁ! ఫర్వాలేదు వెళతాను."

"అభ్యంతరం లేకపోతే ఇంటివరకూ వస్తాను."

"థాంక్స్, నేను వెళ్ళగలను."

"మరోలా భావించకండి, సహాయపడే ఉద్దేశ్యంతో.



"చెప్పుకునేందుకు చెట్టో పిట్టో..."
చిత్రం—మంగళారా జ్ఞానేశ్వర్
(హైదరాబాదు—12)

"క్షమించండి, మీరంటే నాకు ఎప్పుడూ గౌరవం సన్నగిల్లదు. వస్తానండి, గుడ్‌నైట్."

"గుడ్‌నైట్" వెళుతూన్న రేణుకను చూస్తూ అన్నాడు.

గుమ్మం దగ్గిరే ఎదురైన రాధిక, "రేణూ!" అంది కంగారుగా.

"పని ఎక్కువైందంతే." చిన్నగా నవ్వి రాధిక చెయ్యి నొక్కింది.

"ఎంత పని ఉన్నా మరీ ఇంత ఆలస్యంగానా రావటం?" కోపంగా మందలించింది. శీతాకాలం కావటం వల్ల అప్పటికే బాగా చీకటి పడింది.

"రాధీ, ఏం చేయను? నేను చేయను అంటూ వస్తే ఉద్యోగానికి తిలోదకాలు..."

"సారీ, అంత మాట ఇక రానీయకు." రాధిక అంది.

# సరళ రేఖ

(125 వ పేజీ తరువాయి)

వరలో ఆయనను ఎరుగుదురా?" కన్నీరు కంగారుగా తుడుచుకుని లెటర్సు ఇచ్చింది రేణుక. "మీకు ఆయనను తెలుసునా?" రెట్టించాడు. "నాకు కాలేజి మేట్" ముక్తసరిగా జవాబు చెప్పింది. "మనిషి ఎదిగినా, పొజిషన్ ఆక్సెప్ట్ చేసినా మనసు ఎదగలేదు. చిన్నతనం ఇంకా పోలేదు." రేణుక ఒక మారు చూసి తన పనిలో నిమగ్నమైంది.

సాయంత్రం ఇంటికి వచ్చిన రేణుక మనసులో అనేకమయిన ఆలోచనలు, ప్రశ్నలు చెలరేగుతున్నాయి. భగవంతుడు తన సృష్టిలో ఈ మార్పులు ఎందుకు పెట్టాడు? ఒకరిని మరొకరికి పలచన ఎందుకు చేస్తాడు? 'నేను ఈ అవమానం భరించలేను' నుదురు పట్టుకుని కనులు మూసుకుంది. "రేణూ!" మృదువైన పిలుపుతో తల ఎత్తింది.

"ఏమిటిది? ఎందుకు? ఏం జరిగింది?" అవిరళంగా వస్తూన్న కన్నీటిని తుడుస్తూ రాధిక అడిగింది. తన ప్రశ్నలతో మరింత బేలగా మారిన రేణుకను జాలిగా చూసింది.

"రాధీ, రవి తెలుసు కదూ?"

"రవి ... ఓ మన కాలేజీ హీరో, అదే మన క్లాస్ మేట్ సంగతేనా?"

"అవును."

"ఇక్కడ దిగబడ్డాడా?" రేణుక ఒక మారు చూసి దృష్టి మరల్చింది.

"ఏమిటి సంగతి, కనిపించాడా? ఏమైనా అన్నాడా?" సాలోచనగా చూసింది రాధిక.

"ఎక్కడో కనిపిస్తే బాగానే ఉండును. మా ఫ్యాక్టరీ ఓనర్ తనే — పది గంటలకు వచ్చాడు."

"వాట్!" ఆశ్చర్యంగా చూసింది రాధిక.

"నాకు చూసిన తరవాత గాని తనే ఓనరని తెలియదు. ఆయనగారే మానేజ్‌మెంట్ స్వయంగా చూస్తాడట."

"నిన్ను ఏమీ అనలేదు కదా?"

"అతనిని నేను ఏం చేశానని ఇలా నన్ను పేస్ చేస్తున్నాడు? అంతమందిలోనూ నన్నే వెదుక్కుంటూ" రేణుక చెప్పలేకపోయింది.

"అందుకని ఏడుస్తూ కూర్చున్నావా?"

"నల్లగా ఉండటం నా తప్పంటావా?"

"పిచ్చిగా వాగక. ఒకరు నల్లగా ఉంటే ఒకరు ఎర్రగా ఉంటారు, మరొకరు తెల్లగా ఉంటారు. రంగులో ఏముంది గుణం ప్రధానం కాని? వాడేదో అన్నాడని ఎందుకు బాధపడతావ్? నాలుగు మాటలు నీవూ అనక పోయావా?"

"కొత్తగా అడుగు పెట్టిన బాసే అతను."

"హు, ఆఫీసుకు కొత్త అవవచ్చు కాని మనకు కొత్త కాదుగా. కల్చర్‌లెస్ క్రీచర్"

"ఆఫ్‌కోర్స్. కాని, అంతమందిలోనూ తను అలాగ అనటంతో నాకు నోట మాటరాలేదు."

"అందుకని నోరు మూసుకున్నావా? వాడు ఇంకా ఆ బుద్ధి పోగొట్టు కొనలేదన్నమాట."

"అందరికీ ఆ వార్త క్షణంలో చేరి నన్ను ఒక జంతువులా చూశారు. వాళ్ళ వెకిలినవ్వులు, గుసగుసలు — ఆ మనుషుల మధ్య నిలబడ బుద్ధి పుట్టలేదు." రేణుక పెదవులు సన్నగా వణికాయి.

"వాళ్ళందరూ మహా తెల్లగా ఉన్నారా — వాళ్ళు దొరలు అనుకున్నారా?"

"వాళ్ళు ఎలాగుంటేనేం — ఎదటి వాళ్ళని చూసి నవ్వటంలో వాళ కేం ఆనందం కలుగుతుందో!"

"అవును. గురివింద గింజ దాని నలుపు ఎరగదు. నిన్ను ఇంత అవమానించిన తను మాత్రం అవమానం పొందడనుకున్నావా — గాడ్ ఈజ్ దేర్." "ఎక్కడ ఉన్నాడే నీ గాడ్, ఏమిటి సంగతి?" అటుగా వచ్చిన గోపాల్, తోటలో వారి పక్కన కూర్చుంటూ అడిగాడు.

"నా గాడ్, నీ గాడ్ ఏమిటి? అందరి గాడ్ పైన ఒకడు ఉన్నాడు."

"ఫిలాసఫీ సీరియస్ తీసుకున్నావని తెలుసుకే. ఆమెను కూడా ఫిలాసఫర్ చేయాలనా నీ ఊహ."

"హాస్యానికూ సందర్భం ఉంటుందని తెలుసుకోవటం మంచిది."

"ఏమైంది నీకు?" చెల్లెల్ని చూశాడు. రాధిక నేత్రాలు తీవ్రంగా ఉన్నాయి.

"అసలేం జరిగింది?"

"అరుస్తావా, తీరుస్తావా?" గోపాల్ వింతగా చూశాడు.

"రెండూ చేస్తానేమో!"

"ఎనీ ట్రబుల్?" రేణుక వైపు తిరిగాడు.

"అబ్బే. ఏం లేదు" తడబడింది.

"ఇద్దరూ దాస్తున్నారు."

"లేదండి, ఉంటేకదా ఏదైనా చెప్పటానికి." సంజె వెలుగులో రేణుక ఏడ్చిన వదనం లేతగా వాడి ఉంది.

"మీరు, మీరు ఏడుస్తున్నారా? అసలు ఏం జరిగింది?" రేణుక అక్కడ ఉండలేక అక్కడినుండి గబుక్కున వెళ్ళింది. రాధిక ద్వారా అంతా విన్న గోపాల్ చిన్నగా నవ్వాడు.

"సిల్లీ థింగ్— ఈ మాత్రానికా అంత బాధ?"

"అన్నయ్యా. నీకు అది సిల్లీ థింగే — ఏదైనా అనుభవించిన వారికి గాని తెలియదు. ఎవరి అందం వారిది — ఎదటి మనిషిని కించపరచటానికి తనకేం హక్కుంది?"

"ఆ ప్రశ్న తిన్నగా వెళ్ళి వాళ్ళ బాస్‌ను అడుగు. నన్ను అడిగితే ఏం చెప్పను?"

"నువ్వు ఏం చెబుతావు? ఏం చెప్పలేవు. కాని, అడిగింపకుండా విని నవ్వుతావు అంతే."

రాధిక రుసరుస లాడుతూ వెళ్ళింది. గోపాల్ కనుల ముందు రేణుక మెదిలింది. నల్లని రంగు అయితేనేం విశాలమైన నేత్రాలు, చిన్ని నోరు. 'ఆ నలుపు రంగు బదులు భగవంతుడు ఆమెకు తెలుపు రంగు ప్రసాదించి ఉంటే గ్రీక్ దేవతలాగ ఉండును. ఈ నాడు అలరిపెడుతున్న అతనే-ఆమె ఒక్కసారి చూస్తే చాలనుకుని ఆమె కడగంటి చూపులకు దాసోహ మనును.' ఒక విధంగా ఆలోచిస్తున్న గోపాల్ తేరుకుని సన్నగా నవ్వుకున్నాడు.

• • •

"సెర్చిలైట్" వేళాకోళంగా లోపలినుండి వినబడిన మాట విని క్షణం గుమ్మంలో నిలబడింది రేణుక. "ఇష్. వినబడుతుంది" మరో కంఠం జాగ్రత్త పడమంది. తల వంచుకుని తన సీటు దగ్గిరకు వెళ్ళింది. వెనకనుండి నవ్వులు విని అవమానించుకుంది. పరధ్యానంగా టైప్ చేసిందేమో లెటర్స్‌లో వాలామట్టుకు తప్పులు వచ్చాయి.

"అయ్యగారు పిలుస్తున్నారు." ప్యూన్ వచ్చి చెప్పాడు.

రేణుక తనను ఎందుకు పిలుస్తున్నదీ ఊహించలేక పోయింది. మెల్లగా లేచి వెళ్ళింది. స్ప్రింగ్ ఛైర్‌లో కూర్చుని పేపరు చూస్తున్నాడు రవి. "కమిన్" అటు చూడకనే అన్నాడు.

"టైప్ చేయటం వచ్చునా?"

రేణుక నిదానంగా చూసింది. సిగరెట్ చేతిలో పట్టుకుని పైనున్న ఫాన్‌ను చూస్తున్నాడు.

"నా మాటలు వినబడిం దనుకుంటాను." కళ్ళు మాత్రం తిప్పి చూశాడు.

"సర్టిఫికేట్స్ సబ్‌మిట్ చేశాను."

"వాట్. నేను అడిగిన దేమిటి, ఇచ్చే జవాబేమిటి? సర్టిఫికేట్స్ ఎందుకు, పేరుకా?"

రేణుక అభిమానం దెబ్బ తినింది.

"ఇలాగానే లెటర్స్ టైప్ చేయటం. ఈ ఆఫీసు నుండి ఎప్పుడూ ఇలాగే చేసి పంపుతున్నారా? ఇన్ని తప్పులతోనా టైప్‌చేయటం, టైప్ వచ్చిన మనిషి చేసేదేనా ఇది?" బలంగా కాలింగ్ బెల్ నొక్కి మూర్తిని పిలిచాడు. టేబుల్ మీద పడేసిన లెటర్స్ తీసి చూసింది రేణుక. ఏదో ఆలోచిస్తూ చేయటం వలన వచ్చిన తప్పులకు నొచ్చుకుంది.

"ఎప్పుడూ ఇలా జరగలేదు. పొరపాటైంది. ఐ విల్ బి కేర్‌ఫుల్." మందస్వరంతో అంది.

"ఎప్పుడూ లేనిది ఇప్పుడు కొత్తగా ఎందుకు జరిగింది? చీకటిగా ఉందా? సరిగ్గా కనబడలేదా? వస్తూ చీకటినికూడా వెంటబెట్టుకుని వచ్చినట్టుంది."

వెక్కిరింతగా అన్నాడు. రేణుక వదనం పౌరుషంతో ఎర్రబడింది.

"ఎప్పుడూ ఇలా జరగలేదు. చాలా బాగా పని చేస్తారు, మరి ఈ దినం ఎందుకని ఇలాగ జరిగిందో." అప్పుడే వచ్చిన మూర్తి విషయం అర్థంచేసుకుని అన్నాడు.

"మరలా వేరే కాపీలు టైప్ చేస్తారు, ఈసారికి..."

"ఆవిడ తరఫున వకాల్తా పుచ్చుకున్నారా? మీరు తప్పు చేశారా కష్టమార్పణ అడగటానికి?" కోపంగా చూసాడు రవి.

"అబ్బే — అదేంలేదు." తడబడ్డాడు.

"అపాయింట్ చేసుకున్నప్పుడే ఎఫిషియంట్ వర్కర్‌ను చూసుకోవాలి. ఎవరు అపాయింట్ చేసు కున్నది?"

"నేనేనండి! అయినా, ఎప్పుడూ ఇలాగ జరగలేదు."

"ఊ, అందుకే సపోర్ట్ ఇస్తున్నారు. మనిషిని చూస్తే తెలియటం లేదూ ఎలా పనిచేసేదీ? ఆ

అందానికి తగినట్టే ఉంది ఈ పని అందమూను." సభ్యతకూడా మరిచి చులకన భావం పేరుకుని ఉండ టంతో ఏమంటున్నదీ తెలుసుకోనకుండా అన్నాడు.

అప్పటివరకూ లోపలే అణిగి ఉన్న కోపం ఒక్క మారుగా రేణుకకు కట్టలు తెంచుకుంది. ఆత్మాభి మానం బాగా దెబ్బతినింది.

"నా అందం సంగతి మీకు అనవసరం. మీకు కావలసింది పని. అంతకు మించి మాట్లాడటం మంచిది కాదు."

"అహా — మీ పని ఎంత అందంగా ఉంది! ఆ అందమైన చేతితో చేసిన ఉత్తరాల అందాన్ని, పని చేసిన వాళ్ళే మెచ్చుకోవాలి."

"మనిషన్న తరవాత పొరపాట్లు జరగటం సహజం. ఒక్కమారు పొరపాటు అయినంత మాత్రాన ఇంతగా అనటం, అదీ ఎదటి మనిషి అందాన్ని ఎత్తిచూపుతూ అనటం సభ్యత అనిపించుకోదు."

"మేనర్స్ టీచ్ చేస్తున్నావా?"

"తెలియని వారికి నేర్పకపోతే ఎలా తెలుస్తుంది?"

"నీవా నాకు నేర్పటం?" తేలికగా నవ్వాడు.

"కాలేజి చదువు నీకు నేర్పనిది నా వంటివారే నీకు నేర్పాలి."

"కాలేజీ చదువు నీకు నేర్పిన దేమిటి? బాస్‌ను మర్యాదగా పిలవటం తెలియదు! డూ యు నో మేనర్స్?" కోపంగా అడిగాడు.

"లేడీస్‌తో ఏ విధంగా మాట్లాడాలో, నడుచు కోవాలో నీకు తెలుసువా? ఏదైనా రెస్పెక్షన్."

"షటప్. సబార్డినేట్ వన్న సంగతి గుర్తుంచు కొనటం మంచిది."

"సబార్డినేటులు కూడా మనుషులు, వాళ్ళకీ ఆత్మాభి మానం ఉంటుందని అన్న సంగతి కూడా తెలుసు కోవటం మంచిది. పాకరీలో పనిచేయటానికి వచ్చాను కాని, మీ ఇంట్లో సర్వెంట్‌గా రాలేదు, అన్నిమాటలు పడటానికి." "మా ఇంట్లో సర్వెంట్ నీకు లాగ ఎందుకుంటుంది, నీకంటే బాగానే ఉంటుంది. నీవంటి అజంతా సుందరులను ఇంట్లో సర్వెంట్‌గా పెట్టు కుంటా మనుకున్నావా?"

"మీకు అందం ఉంటే ఉండవచ్చు. కాని, మరొకరి వ్యక్తిత్వాన్ని, వేషభాషల్ని వెక్కిరించటానికి అధికారం లేదు. ఎవరి రంగు, అందం, అభిమానం వారివి. భగవంతుడి సృష్టిని ఎవరూ కాదనలేరు, మార్చలేరు. ఈనాడు నన్ను పరిహసించి, అవమానించి ఆనంది స్తున్నా వేమో? అదే అనుభవానికి వచ్చినప్పుడు తెలు స్తుంది."

క్షణం అక్కడ నిలవక వణుకుతూన్న పెదవులను అదిమి పట్టుకుని వెళ్ళింది. వారి మాటల మధ్య కలగ జేసుకునే సాహసం లేక, మూర్తి వారి మాటలను వింటూ నిలబడ్డాడు. రేణు వెళ్ళటంతో తేరుకుని చూశాడు. శపించినట్టు అని వెళ్ళిన రేణుక వెళ్ళిన వైపు చూస్తూ అచేతనంగా నన్ను రవిని చూసి, మెల్లగా అక్కడి నుండి తప్పుకున్నాడు.

తరవాత రవి తేరుకుని కారుమీద ఇంటికి వెళ్ళాడు. తన సీటులో కూర్చున్న రేణుక మనసు అనేకమయిన ఆలోచనలతో నిండింది. ఆఫీసులోని పరిసరాలు, ఆ మనుషులు, వారి స్వభావాలు రేణును చిరాకు పరిచాయి. అక్కడ క్షణం నిలవటమే పాప మనిపించింది. పేపర్ తీసుకుని త్వరత్వరగా వ్రాసి, మేనేజర్ గదికి వెళ్ళి మూర్తికి ఇచ్చింది.

"ఏమిటి ఇది?" పేపర్ అందుకుని చూశాడు.

"రాజీనామా."

"తొందర పడకండి. ఉద్యోగంలో చేరిన తరవాత ఒక్కొక్కమారు మాటలు పడవలసి ఉంటుంది. ఈ మాత్రానికి రాజీనామా ఇస్తారా? తీసుకోండి. నేను ఆయనకు చెపుతాను."

తిరిగి ఇవ్వబోయాడు.

"వద్దండి, ఈ ఉద్యోగం నేను చెయ్యలేను. ముఖ్యంగా ఆయన దగ్గిర చేయటం నాకు ఇష్టంలేదు. మీ అభిమానానికి ధన్యవాదాలు."

రెండు చేతులూ జోడించింది.

"మరొక్క మారు ఆలోచించండి, ఈ ఉద్యోగం వదలుకుంటే..."

"ఫర్వాలేదు, ఈ విశాల ప్రపంచంలో ఏదో విధంగా జీవించగలను. సెలవ్."

వెనక్కి చూడకుండా కదిలింది. మూర్తి ఆమె వెళ్ళిన వైపే అచేతనంగా చూడటం తప్ప మరేం చేయలేక పోయాడు.

* * *

"అప్పుడే వచ్చావేం, ఒంట్లో బాగుండలేదా? అలా గున్నావేం?"

జానకమ్మ కంగారుగా అడిగి కాఫీ ఇచ్చారు. మౌనంగా కాఫీ తాగి కాఫీగ్లాసు పక్కన పెట్టింది.

"తల పోటుగా ఉంది, నన్ను మాట్లాడించకు." నుదుటిని చేతితో రాసుకుంటూ అంది.

"అమృతాంజనం రాయనా?" మృదువుగా తలమీద చెయ్యివేసి అడిగారు.

"అబ్బా — నా కేమీ వద్దు." చిరాకుగా అంది. రేణుకలోని చిరాకుకు కారణం తెలియని జానకమ్మ మౌనంగా ఊరుకుంది.

'ఏదో ఆధారం దొరికిందని సంతోషపడ్డాను. ఈ జీవితానికి ఇది చాలు అనుకుని తృప్తిపడ్డాను. కాని, ఇప్పుడు జరిగిన దేమిటి? ఈ తెలుపు, నలుపు రంగుల మధ్య ఎంత తేడా ఉంది? ఈ రంగులకీ, మానవ జీవి తానికి ఇంత సంబంధం అల్లుకుని ఉందా? మానవుడికీ, సౌందర్యానికీ అంత వీడని అనుబంధం ఉందా? కేవలం బాహ్య సౌందర్యానికే మానవుడు విలువ ఇస్తాడా? ప్రపంచం అంతా సౌందర్యంతోనే నిండి ఉందా? అవును. ప్రకృతినే పచ్చదనంతో అనేక విధాలుగా భగవంతుడు ఎంతో అందంగా సృష్టించాడు. ఎక్కడలేని అందం ప్రకృతిలో ఉంది. మానవుడు తనను మరిచి, పూర్తిగా ఆనందం ప్రకృతి సౌందర్యాన్ని చూసి పొందు తాడు. సుందరమయమైన ప్రకృతిని చూసి పరవశించి తనను మరిచి, పూర్వకాల మానవుడు పాడిన పాట—సంగీత సాహిత్యాలు, ఆడిన ఆట — నృత్యాలు, చేసిన పనులు —శిల్పాలు అయినవి కదా! తన సృష్టిలో అన్నీ ఇంత మెళుకువతో, ప్రతీ అణువూ జాగ్రత్తగా సౌందర్యంతో సృష్టించిన భగవంతుడు నాకు ఎందుకు అన్యాయం చేశాడు? నల్లటి వారిని ఎందుకు సృష్టిస్తాడు? నలుగురిలో నవ్వుల పాలు ఎందుకు చేస్తాడు? నల్లగా ఉండటం నా నేరం కాదే? నలుపు రంగులో ఉంటే మాత్రం ఎందుకు చులకనగా భావించాలి? భగవంతుడా! ఈ భేదాలు ఎందుకు పెట్టావయ్యా?'

నిస్సహాయంగా కన్నులు మూసుకుంది రేణుక. కన్నీటితో ఆమె చెంపలు తడిశాయి. 'అవమానం భరించలేక వచ్చాను, రేపటినుండి నా కర్తవ్యం ఏమిటి? ఏం చేయను? ఇలా ఎందుకు జరిగింది?'

కార్చిచ్చులాగ బాధ హృదయాన్ని దహించివేస్తూంది. దానిని చల్లార్చే శక్తి తనలో కరువైంది. ఎటూ తోచక ఏం చేయలేక తోటలోకి వెళ్ళింది. సాయంత్రపు నీరెండ పడి పువ్వులు వింతగా కదలాడుతున్నాయి. అర విరిసిన గులాబీ పువ్వుల రాణిలాగుంది. రెండు చేతులతో దానిని పట్టుకుని క్షణం తదేకంగా చూసింది. రెండు కన్నీటి బిందువులు దాని మీద పడ్డాయి. ఏం చేయాలో తోచని రేణుక కర్తవ్యమూఢురాలై శూన్యంలోకి పిచ్చిగా చూస్తూ కూర్చుంది. అప్పుడే వచ్చిన రాధిక, ప్రతిమలాగ చైతన్యరహితంగా కూర్చున్న రేణుకను చూసి దగ్గిరికి వెళ్ళింది. "రేణూ!" పిలిచింది. రేణుక అర్థంలేని చూపు చూసింది.

"అలాగున్నావేం, ఈ దినం కూడా ఏమైనా అన్నాడా?" రేణుక ఒక మారు చూసి తల వాల్చింది.

"రేణూ! ఏమిటిది?" తననుండి మొహం దాచు కుంటూన్న రేణుకను తన వైపుకు తిప్పుకుంటూ అడిగింది. "ఏమన్నాడు?"

"ఇక తనను అనవలసినది, నేను పడవలసినదీ లేదు. ఆ ఆఫీసుకు, నాకు ఈ దినంతో ఋణం తీరింది."

"అంటే?"

"ఇక ఆ ఆఫీసుకు వెళ్ళవలసిన పని లేదు. రిజైన్ ఇచ్చాను."

"రిజైన్ చేశావా?" ఆశ్చర్యంగా అడిగింది. "ఎంతపని చేశావ్, ఆలోచించే చేశావా? నాతో ఒక్కమాట చెప్పక పోయావా?"

రేణుక పేలవంగా నవ్వింది.

"చాలా తొందరపడ్డావు, రేణూ!"

"లేదు. ముందుగా కళ్ళు తెరిచాను. ఆ మనిషి దగ్గర పని చేయలేను." రేణు దుఃఖాన్ని దిగమింగ టానికి ప్రయత్నించింది.

"ఏమైనా తొందరపడ్డావు. తెలివి తక్కువ పని చేశావు. నీవు ఎందుకు రిజైన్ చేయాలి? అతనేం చేయగలడు?"

"లేకపోతే తన చేత డిస్‌మిస్ చేయించుకోనా? అది అతని సొంత ఫ్యాక్టరీ."

"అంటే ఉద్యోగం నుండి తీస్తాను అన్నాడా?"

"హుఁ, అంత డైరెక్ట్‌గా అనిపించుకోవాలా? అతను మనిషి కాదే!" కన్నీరు తుడుచుకుంది. జరిగిన దంతా చెప్పింది. అంతా విని రాధిక దీర్ఘంగా నిట్టూ ర్చింది.

"నా వంటి వారికి ఈ లోకంలో స్థానం లేదు. నల్లగా పుట్టటమే నేను చేసిన పాపం అయితే, మరణమే నా సమస్యలన్నింటికీ సొల్యూషన్."

"రేణూ! నిన్ను నీవు అలా చిన్నపరుచుకుంటూ వెందుకు?"

"అందరూ చిన్న పరచటం అయింది. నన్ను నేనే చిన్నపరుచుకుంటే అంతా పూర్తి అవుతుంది." బరువుగా వచ్చాయి మాటలు.

"ఎవరో ఏదో అన్నారని బాధపడుతున్నావా?"

"ఎవరో ఏదో అనటమేం — అందరూ అనటానికి వీలుగానే నేను ఉన్నాను. అమ్మ నా గురించి ఎంత బాధ పడిందో, ఎంత విసిగిందో నీకు తెలియదు. నాకు రూపాన్ని ఇచ్చిన తల్లి కనక ఏదో కోపంతో అన్నా, ఓదార్చేది. ముందు ఏడ్చినా, తరవాత ఆమె చల్లని మాటలలో శాంతి కలిగినట్టు అనిపించేది. అమ్మకూ భారంగా లేకుండా ఏదో ఆధారం దొరికిందని, ఆమెకు కొంచెమైనా శాంతి కలగజేయగలనని అనుకున్నాను. కాని, అది కేవలం నా భ్రమ. అంతే! నేను ఆమెకు సుఖ శాంతులును కలగజేయగల ననుకొనటం కలలోని మాట. నా జీవితమే సమస్యలతో నిండింది. నేను అమ్మకే కాదు; ఈ భూమికే భారం, రాధీ!"

రేణుక మాటలకు రాధిక కనులు చెమర్చాయి.

"భారం అంటూ పెద్ద మాటలు వాడుతున్నావ్, ఛ తప్పుకదూ? చెట్టుకు కాయ భారమా?"

"చెట్టుకు కాయ భారం కాదు కనకనే అమ్మ ఇంతవరకూ నన్ను చూడగలిగింది. నా జీవిత సమస్య లన్నింటికీ ఒక్కటే పరిష్కారం, అదే నా. . ."

"రేణూ!" సున్నితంగా నోరు మూసింది.

"చచ్చి ఏం సాధిస్తావే?"

"బ్రతికి సాధించేది ఏముంది?"

"బి. సి. లో లాగా మాట్లాడకు— బతికే అతనిని మనం సాధించాలి."

రాధిక మాటలు రేణులో ఏ విధమైన మార్పు తేలేక పోయాయి. అప్పటికే బాగా చీకటి వలుమూలలా వ్యాపించింది. సన్నని గుడ్డి వెన్నెల మసకగా ఉంది. చీకటిని కూడా మరిచి ఇద్దరూ అక్కడే కూర్చున్నారు. జానకమ్మ రేణును వెతుకుతూ అక్కడికి వచ్చారు.

"చీకటిలో ఏం చేస్తున్నారు, లోపలికి రండి" అన్నారు.

ఆమె మాటలు వారికి వినబడలేదు. "రేణూ!" ఆమె పిలుపుకు రాధిక తేరుకుంది.

"రేణూ, అమ్మ." రేణును కుదిపింది. ఆలోచనా సాగరం నుండి తేరుకున్న రేణుక, "అబ్బ, అప్పుడే చీకటి పడిందా?" నలువైపులా చూసింది.

"రేణూ, ఏమిటే, నాకు చెప్పకూడని బాధ ఏమిటే నీకు? అమ్మతో గాక ఎవరితో చెబుతావే? నీవు అలాగ బాధపడుతూంటే ఎలా భరించగలనే? అప్పటి నుండీ చూస్తున్నాను,.. నీ బాధ నాది కాదా, రేణూ?" జానకమ్మ గొంతు బాధతో నిండింది.

"రేణు ఉద్యోగం మానేసింది." రాధిక సమాధానం ఇచ్చింది. ఆ మాటలకు జానకమ్మ తెల్లబోయింది.

"ఎందుకు? రేణూ! నిజమా?"

". . ."

"ఎందుకు ఉద్యోగం వదలుకున్నావ్? ఉంది అను కున్న ఈ ఒక్క ఆధారాన్ని నీ అంతట నీవే ఎందుకు వదులుకున్నావు?"

". . ."

"ఈ మూగ నోము ఏమిటే — మాట్లాడవేమే."

"అమ్మా!"

"ఏం ఉందని, చూసుకుని చేతిలో ఉన్న దానిని పోగొట్టుకున్నావు, తల్లీ?"

"అమ్మా! నన్ను ఎందుకమ్మా ఇంతకాలం పెంచావు?"

"రేణూ!"

"పుట్టినప్పుడే నన్ను చంపేయక పోయావా? ఈ నల్లదాన్ని బంగారంలా ఎందుకమ్మా పెంచావ్?"

"రేణూ. . ."

ఆ మాటలు వినలేక చెవులు మూసుకున్నారు.

"ఏమిటే నీ మాటలు — తల్లిని అడగవలసిన మాటలేనా ఇవి?"

"నా మీద ఏ ఆశ పెట్టుకుని అపురూపంగా పెంచావు? నీకు ఏవిధమైన సుఖం కలగజేయలేని ఈ కురూపిని అనేక శ్రమలకోర్చి ఎందుకమ్మా భారం పెంచుకున్నావు?"

"నాకు నీవు భారమా? ఏం మాట్లాడుతున్నావో తెలుస్తోందే నీకు?" రేణుకను తనవైపు తిప్పు కుంటూ అడిగారు.

"అమ్మా. . ." తల్లి భుజం మీద తల వాల్చింది.

"రేణూ, ఏం జరిగిందే, ఎవరైనా ఏమైనా అన్నారా? ఆఫీసులో ఏమైనా జరిగిందా?"

వెక్కుతూన్న రేణును తల నిమురుతూ అడిగారు.

"రేణూ! అమ్మను మరి కంగారు పెడుతున్నావు! ఊరుకో, ఏమిటిది."

రాధిక చిన్నగా అంది. అప్పుడే తన పని పూర్తి చేసు కుని ఇంటికి వచ్చిన గోపాల్, చీకట్లో వారిని చూసి, "ఎవరక్కడ?" అంటూ వచ్చాడు. జానకమ్మ అతనిని చూసి అక్కడినుండి వెళ్లారు.

"మీరా! ఇక్కడ, ఇంత చీకటిలో. . ."

సగంలోనే ఆపి వారిని చూశాడు. రేణుకలో లేచే శక్తి లేకపోయింది. సమాధానం రాకపోవటంతో "రాధీ!" అన్నాడు.

"రేణుక జాబ్‌కు రిజైన్ చేసిం దన్నయ్యా." రాధిక అంది.

"ఏమండీ, రేణుకా?" నమ్మలేక పోయాడు. సన్నగా వినబడుతున్న రేణుక వెక్కిళ్ళను విన్నాడు. "మరలా ఏమైనా జరిగిందా?"

రాధిక అంతా చెప్పింది.

"రోగ్, ఎవ రతను?" ఒక విధమైన కోపం ధ్వనిం చింది అతని మాటలలో. "మంచి పని చేశారు, యు హావ్ డన్ ఎ గుడ్ థింగ్. ఎందుకు వర్రీ అవుతారు? మీరూ నాలుగూ దులిపేశారుగా." వెంటనే అన్నాడు.

"అది కా దన్నయ్యా, ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగం దొరకడం అంటే ఎంత పెద్ద సమస్య."

"అదీ పాయింటే!" క్షణం మౌనం వహించాడు.

"వర్రీ అవకండి, నేను ఎక్కడైనా ప్రయత్ని స్తాను." హామీ ఇస్తున్నట్టు అన్నాడు.


"నిజంగా చూస్తావా, అన్నయ్యా!" ఉత్సాహంగా అడిగింది.

"తప్పక. సభ్యత లేని వారిదగ్గర పనిచేయటం కన్నా ఇంట్లో కూర్చోవటం మేలు. సరే, ఇక ఆ బెంగ వదిలి సుఖంగా నిద్రపొండి. లేవండిక, చీకట్లో పురుగుపుట్రా ఉంటుంది."

వారిద్దరినీ లేపాడు.

* * *

గోపాల్ మాటలు రేణుక మనసును కొంచం తేలిక పరిచినా, తనలోని భావావేశాలు దూరం చేసుకొనటం సాధ్యపడలేదు. ఉద్యోగం దొరకటం అంటే సామాన్య మైన పనా? అనుకున్నంతలో కాళ్ల దగ్గిరకు వస్తుందా? ఎప్పుడు, ఎక్కడ వస్తుందో. ఆ విషయం ఊహించ లేనిది. వేరేచోట జాబ్ వచ్చినా అక్కడి పరిసరాలు, మనుషుల స్వభావాలు ఎలాగుంటాయో! ఎక్కడచేరితే నేం, తన ఆకృతి మారదు కదా! ఈ రూపుతో మరల ఏ విధంగా అపహాస్యాల పాలు కావాలో! తనకేం అంద గత్తె ననిపించుకోవాలని లేదు. తనను చూసి ఎవరూ పరిహసించకుండా ఉంటే చాలు! జీవితంలో ఇంకా ఎన్ని సమస్యలు నా గురించి ఎదురుచూస్తున్నాయో! స్త్రీకేనా ఏ సమస్య వచ్చినా? భగవంతుడు ఇచ్చిన రూపు, రంగు అయినా, స్త్రీలు నలుగురిలో ఎందుకు తలవాల్చాలి? అదే మగవారు నల్లగా ఉన్నా ఎవరూ పట్టించుకోరు ఎందుకని? ఎందుకు ఈ భేదం, తార తమ్యం, పక్షపాతం? స్త్రీ అంటే మైనపు బొమ్మలాగ అందాలన్నీ పుణికి పుచ్చుకున్న ఆట బొమ్మ అనా ఉద్దేశం? అదే కరువైన నాడు స్త్రీకి చివరికి మిగిలేది పరిహాసాలేనా? అంటే సాటి మనిషిని మనిషిగా గౌర వించ లేని సంస్కారం మానవులలో జీర్ణించి ఉందా?




"కోడలుపిల్లా, కాస్త వంగి ఊడ్చమ్మా!"

"వంగి ఊడిస్తే నాలుగునాళ్ళకే మీలా తయారవుతాను, అత్తయ్యా!"

సంస్కారం అన్నది ఏ చదువు నేర్పుతుంది? ఎక్కడ దొరుకుతుంది? అది బజారులో దొరికే వస్తువుకాదే, డబ్బుపెట్టి కొందామన్నా దొరకటానికి.

అది మనిషి మనసులో చిన్నప్పుడే ఉదయించవలసిన లక్షణం. మధ్యలో రమ్మంటే ఎలా వస్తుంది? ప్రపంచంలో అందరూ రవి వంటి వారే ఉంటారా? ఉండరు; గోపాల్ వంటి సహృదయులూ ఉంటారు. అటువంటి వారు కూడా ఉండబట్టే 'ఈవాడు ఈ మాత్రం వర్షం పడి, ఆహారానికి లోటులేకుండా ఉంది. అందరూ ఒక లాగ ఎప్పుడూ ఉండరు. కాని, నా దుర దృష్టం కొద్దీ అటువంటి మనిషి ద్వారా, ఆ పరిసరాల లోను, దానినే జీర్ణించుకున్న జీవుం మధ్య వవి దొరికింది. మూర్తిగారి మంచితనమే కరువై ఉంటే ఇంతకాలం అక్కడ పనిచేయటానికి తనకు అవకాశం లేకపోనేమో! నడుస్తూ ఉంటే దారిలో అనేక ముళ్లు కాళ్లలో దిగుతాయి. అవి తీస్తాము. నొప్పి కలిగినా అది క్షణికమే. మరలా అది గుచ్చుకున్నట్లు కూడా గుర్తుండదు. అటువంటిదే జీవితంలో జరిగే సంఘటనలు కూడాను. బాధ కలగక తప్పదు. కాని, దానిని మరువటానికి ప్రయత్నించాలి...రాత్రి నిద్ర పట్టక పక్కమీద ఆలోచనలతో దొర్లుతూంది రేణుక. జానకమ్మ వారి మాటల వలన రేణు బాధకు కారణం తెలుసుకుంది. కన్న కూతురి బాధ రంపపు కోతైంది ఆమెకు. బయటకు వెళ్లగక్కలేక మూగ బాధ అనుభవించారు. కాని, అంతకంటే జన్మ ఇచ్చిన తల్లి అయినా ఏం చేయలేక పోయారు.

* ● *

ఉదయం లేచిన రేణుక కళ్లు చింత నిప్పులాగ ఎర్రగా ఉన్నాయి. నలిగిన దేహంతో అలసటగా ఉంది. పొద్దుట లేచినది మొదలు సమయ మెంతైనదీ తెలియని రేణుకు, ఆ దినం కాలం అలాగ స్తంభించిందా అనిపించింది. నిశ్శబ్దత భయంకరంగా అనిపించింది. ఎంత ఆలోచించినా ఏం లాభం? ఎన్ని ఆలోచనలు వచ్చినా తిరిగి తిరిగి ఒకే చోట ఆగుతుంది. మౌనంగా, ప్రపంచంలోని బరువంతా తన నెత్తిమీద ఉన్నట్లు ఉన్న రేణుకను చూసిన జానకమ్మ కాలు ఆడలేదు. సాయంత్రం రాధిక వచ్చి రేణుకలో కొంచం చైతన్యం కలగ జేసింది. ఏవో కబుర్లు చెప్పి నవ్వించబోయింది. కాని, అవి రేణుకలో ఏమాత్రం మార్పును తేలేక పోయాయి. ఇంటికి వచ్చిన గోపాల్‌ను ప్రశ్నార్థకంగా చూసింది. అర్థం చేసుకున్న గోపాల్, "సారీ, మీ సంగతి మరిచాను. అయినా, వెంటనే దొరకటం కష్టం. కొన్ని దినాలు పట్టవచ్చును. డోంట్ వర్రీ, మేము లేమూ?" స్నేహపూర్వకంగా అన్నాడు. "చదువుకున్నారు. మీరే ఇలాగుంటే, అమ్మగారు బెంగ పెట్టుకోరూ? ఇక ఉద్యోగమే దొరకదు అనుకుంటున్నారా?"

"లేదు. నారు పోసినవాడు నీరు పోయక పోతాడా?"

"నాలుగు దినాలు కలిసి ఉంటే వారు వీరు అవుతారు. రాధీ స్నేహ మహిమ మీలో బాగా పనిచేసినట్టుందే. ఫిలాసఫర్ అవుతున్నారా ఏమిటి?"

"నాలుగు దినాలు కాదు, రెండు సంవత్సరాలుగా ఒకచోటే ఉంటున్నాము. మరి కొంచమైనా మార్పు



"అమ్మా, మా డ్రాయింగు మాస్టారు గుర్రాన్ని ఎప్పుడూ చూడలేదేమో — నేను గుర్రం బొమ్మవేసి చూపిస్తే అదేమిటి అని అడిగారు!"

రావద్దా?" రాధిక అంది.

రేణుక చిన్నగా నవ్వింది.

"అదీ, అలాగ నవ్వాలి. బీ హాపీ. నేను చూస్తానన్నానుగా."

"ఆ గోపాలుడు అభయహస్త మిచ్చినప్పుడు ఇంకా చింత ఎందుకే, చిట్టితల్లీ?" రాధిక అంది.

'చూస్తావుగా' అన్నట్లు చూశాడు గోపాల్.

వారం దినాలు, పదిహేను రోజులు, నెలలు గడిచాయి. కాని, ఇన్ని దినాలు గడిచినా ఉద్యోగ విషయం ఏమీ తెలియలేదు రేణుకు. ఉద్యోగమే ఆధారంగా ఉన్న తమకు, దినాలు గడవటం ఎలాగ? డబ్బు లేనిదే ఒక్కపని జరగదే. రాధిక ఇంట్లో ఆదుకుంటూన్నా ఎంతకాలం వాళ్ళు చూస్తారు? ఎంతకని వాళ్లమీద ఆధారపడటం? తన డబ్బు వారిదగ్గిర ఏముందని? ఇది మర్యాద అనిపించుకుంటుందా? ఈ కరువు దినాలలో ఒకరి మీద ఆధారపడి, భారంగా ఉండటం ఏం బాగుంటుంది? తనేం వారికి చుట్టమా, పక్కమా? 'వద్దు, త్వరలో ఏదో జాబ్ చూసుకోవాలి. దేనికైనా మానవ ప్రయత్నం కూడా ఉండాలి. గాలిలో దీపం పెట్టి భగవంతుడా నీదే భారం అంటే ఎలాగ? కాని, నేను ఎవరిని అడగను? ఎవరితో చెప్పను? నాకు ఎవరినీ తెలియదే!' భావ పరంపరలతో తోటలో పువ్వుల మొక్కల మధ్య కూర్చున్న రేణుక, అడుగుల చప్పుడుతో అటు చూసింది. గోపాల్ చిన్నగా నవ్వి కూర్చున్నాడు. రేణుక సాలోచనగా చూసింది.

"ఇప్పటివరకూ నాకు తెలిసినంతలో ఖాళీలు ఎక్కడా లేవు." రేణుకను చూశాడు.

నిస్సృహగా తల వాల్చింది.

"ఎక్కడో ఎందుకు? నేను ఎలాగూ ప్రైవేటు డిస్పెన్సరీ పెట్టాలనుకుంటున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే..." అంటూ ఆగాడు.

రేణుక రెప్పవాల్చక క్షణం చూసింది.

"ప్రైనింగ్ అవకపోతేనేం? నేను చెప్పినట్లు చేస్తే కొన్ని దినాలకు నన్ను మించుతారు. ఏమంటారు?'

రేణుక కృతజ్ఞతగా చూసింది.

"ఎలాగూ ఒక నర్స్ అవసరం ఉంటుంది. పైవాళ్ళ నెవరో ఎందుకు? మీరే ఆ పోస్ట్ చేద్దురుగాని."

"..."

"ఏమిటి, మాట్లాడరేం, మీకు అంగీకారమేనా?"

"ఏం, మాట్లాడను? మీ మంచితనం చూస్తూంటే నాకు ఏం చెప్పాలో తెలియటం లేదు. మీ వంటివారి దగ్గిర పని చేయటం కన్నా. . ." మాట్లాడలేక పోయింది.

"రేణుకా! మీరు మమ్మల్ని ఎంతో ఎత్తునపెట్టి అపురూపంగా ఊహిస్తున్నారు. ఎదటి మనిషి సుఖ సంతోషాలను, బాధను అర్థంచేసుకొని, పంచుకొని మనిషిలో మానవత్వం ఏముంది? మనిషి అనిపించుకుంటాడా? అంతలా దూరంచేసి మాట్లాడకండి. నిజమే అనుకుని గర్వం వచ్చేయ గలదు."

తమాషాగా నవ్వాడు.

"అది మీవంటి వారి దగ్గిరకు రమ్మన్నా రాదు."

"ఏం, భయమా? మళ్లీ పొగడ్త మొదలు పెడుతున్నారు?"

రేణుక చిన్నగా నవ్వింది.

"అరే, రేణు! ఎన్ని దినాలకు నవ్వు చూశాను."

రాధిక పరుగున వచ్చింది. "క్లాస్‌మేట్ బలవంతం పెడితే వాళ్ల ఇంటికి వెళ్లాను. రావటానికి ఆలస్యమైంది." అడగకే చెప్పింది.

"ఆ నవ్వుకు కారణ మేమిటి?" కుతూహలంగా చూసింది.

"ఉద్యోగం ఎక్కడైనా దొరికిందా అన్నయ్యా?" ఉత్సాహంగా అడిగింది.

"దొరికింది." గోపాల్ అన్నాడు.

"ఎక్కడ? ఏమిటి, రేణూ? ఏమిటే సంగతి? మాట్లాడవేం, చెప్పవే?" ప్రశ్నల వర్షంతో ఉక్కిరి బిక్కిరి చేసింది.

రేణుక గోపాల్‌ను చూసింది. గోపాల్ చిన్నగా నవ్వాడు.

"ఏమిటి?" వింతగా చూసింది రాధిక.

"ఎక్కడో ఏమిటి? నేను డిస్పెన్సరీ పెడుతున్నానుగా, అక్కడే చేస్తారు."

"వాట్!"

"ప్రస్తుతం నాకు తెలిసినంతలో వేకెన్సీలు ఎక్కడా లేవు. నేనైనా ఎవరినైనా అపాయింట్ చేసుకోవాలి కదా?"

"నైస్ ఐడియా" రాధిక మెచ్చుకుంది. "మాట ఎలాగైతేనేం నిలబెట్టుకున్నావ్! అభినందనలు అందుకుంటావా?"

"సర్టెన్లీ." మందహాసం చేశాడు.

"బై ది బై. పే ఎంత కావాలంటారు?"

రేణుక ఇబ్బందిగా చూసింది.

"ఆ మాట నీవు అడగాలా? అంతా మామూలే. నీవు ఎవరినైనా అపాయింట్ చేసుకుంటే ఇంత ఇస్తావ్? కొంచం ఎక్కువ ఇచ్చినా వద్దనము." రాధిక అంది.

"చిట్టితల్లివి, ఎక్కువ ఇస్తే వద్దని నీవు ఎందుకు అంటావే — వేదా?"

రాధిక నవ్వింది.

"సరే, ఇంతకూ ఎప్పుడు ఓపెన్ చేస్తావు?"

"రెండు దినాలలో, అంతా రెడీగా ఉంది. రేణుకా! బీ రెడీ."

ఆ సాయంత్రం ఆ ముగ్గురూ ఎంతో ఉల్లాసంగా గడిపారు.

• • •

ఆ రోజు గోపాల్ డిస్పెన్సరీ ఎంతో ఘనంగా ఓపెన్ చేశాడు. అనేకమంది వచ్చి గోపాల్‌ను అభినందించారు. రేణుకను అసిస్టెంట్‌గా అందరికీ పరిచయం చేశాడు. హాయిగా అందరికీ వీడ్కోలు చెప్పాడు. కళ్లనిండుగా కాంతి నింపుకుని చూసింది రేణుక. ఇన్‌పేషంట్లుగా చేర్చుకుందుకు వీలుగా అనేక బెడ్స్ వరసలుగా పెద్ద హాలులో వేయించాడు. ఆ ప్రదేశం చాలా పరిశుభ్రంగా ఉంది. డిస్పెన్సరీ ముందున్న కాళీస్థలంలో చక్కని పువ్వుల మొక్కలు, అనేక రకాల క్రోటన్స్ ఆహ్లాదకరంగా, ముచ్చటగా ఉన్నాయి. ఆ వాతావరణమే ప్రశాంతంగా ఉంది. ఎక్కడలేని శాంతి అక్కడే లభించినట్లు రేణుకకు అనిపించింది. తేలికగా నిట్టూర్చింది. గోపాల్ ఎంతో నేర్పుతో అందరి మన్ననలు పొందాడు. విదేశంలో చదివి వచ్చాడేమో, ఒక విధమైన మోజుతో అనేక మంది ముందుకు వచ్చినా, గోపాల్ దానిని చిరస్థాయిగా ఉంచుకొనడానికి ప్రయత్నించి సాఫల్యం పొందాడు. మంచితనంతో, నేర్పుతో అందరి మన్ననలను పొందాడు.

చాలామంది పేషంట్లతో డిస్పెన్సరీ నిండింది. అతని చల్లని మాట, ఎప్పుడూ అతని వదనం నుండి చెరగని చిరునవ్వే పేషంట్లకు దివ్యౌషధమై, వారి మనసులకు పన్నీటి జల్లయ్యేది. అనేక రకాల వ్యాధులతో బాధపడుతూన్న రోగులను చూస్తూన్న రేణుక మనసు మూగబోయింది. వారి మీద జాలితో మనసంతా నిండింది. బాధను భరించలేక మెలికలు తిరిగేది. వారిని చూడలేక కన్నులు మూసుకుంది.

'ఈ మానవులను సృష్టించి ఇన్ని కష్టాలు ఎందుకు కలగజేస్తాడు? ఈ బాధలే కలిగించకపోతే భగవంతుడు అనే వాడు ఉన్నాడని గుర్తించరనా? ఇన్ని రకాలుగా బాధపడే వారి బాధ ముందు, కష్టాలముందు నేను పడినదీ ఒక బాధేనా? నాదీ ఒక కష్టమేనా? భగవాన్! నాకు ఒక్కదానికే నీవు అన్యాయం చేశావు, పక్షపాతంగా నన్ను సృష్టించావు అనుకుని నిందించాను. లేదు, స్వామీ! లేదు. నాకు అన్యాయం చేయలేదు. సౌందర్యం లేకపోతేనేం? దానిని మించిన, విలువైన ఆరోగ్యం ప్రసాదించావు. ఇది నాకు చాలు. ఈ జీవితానికి ఇంతకంటే ఏం కావాలి? అబ్బ! వీరి బాధలుచూస్తుంటే దీనిని మించిన నరకం వేరే లేదేమో అనిపిస్తుంది. అంధురాలనై, తెలివితక్కువగా నిన్ను నిందించాను— నన్ను క్షమించు స్వామి!'

"రేణుకా! ఏమిటి ఆలోచిస్తున్నారు?"

గోపాల్ పిలుపుకు తేరుకుంది.

"అబ్బే, ఏం లేదు. వీళ్ల బాధలను చూస్తూంటే నరకం అంటూ పైన వేరే లేదేమో అనిపిస్తూంది."

> **సంశయం**
>
> మనకు తక్కువ తెలివి ఉన్నప్పుడే విషయాలు బాగా అర్థమౌతాయి. అధిక జ్ఞానంతోబాటు సంశయం కూడా పెరుగుతుంది.
>
> —గొథే

"ఏం, అప్పుడే ఇక్కడి వాతావరణం మొహం మొత్తిందా?" నవ్వాడు.

"అలా గనటం లేదు. వాళ్ల మూలుగులూ అవీ చూస్తూంటే కళ్ల నీరు తిరుగుతూంది. ఇంత పెద్ద శరీరంలో ఎక్కడ, ఏ మాత్రం బాధ కలిగినా భరించ లేము. వీళ్ల జబ్బులు, భయంకరమైన గాయాలు, ఆక్సిడెంట్ల వల్ల అంగవైకల్యంతో వాళ్ళు పడే బాధలు అబ్బా. . ." రేణుక కన్నులు మూసుకుంది.

గోపాల్ నిదానంగా చూశాడు. "చాలా సున్నితమయిన మనస్సు. అయితే మీరు ఇక్కడ, ఈ రోగుల మధ్య పని చేయలేరేమో!"

"లేదు, చేస్తాను. అంత బాధనుండి వారిని విముక్తుల్ని చేసి, వారిలో సంతోషాన్ని చూడటంలో ఎంత ఆనందం ఉంది! కాంతితో నిండిన వారి కన్నులలో ఎంత తృప్తిని చూస్తాము! ఒకవిధంగా వారికి సేవ చేయటంలో తెలియని ఆనందం ఉంది."

"ఊఁ, మానవసేవే మాధవ సేవ కదూ?"

పరీక్షగా రేణుక మాటలను వింటూన్న గోపాల్ నవ్వాడు.

"డాక్టర్! కాదంటారా? వెక్కిరిస్తున్నారా?"

"కొత్తగా పిలుస్తున్నా రేమిటి? సెకండ్ పాయింట్ మిమ్మల్ని వెక్కిరించటమా? నో — నో సామెత ఉంది కదూ?" సర్దుకుంటూ అన్నాడు.

"అందరూ మిమ్మల్ని 'డాక్టర్' అని పిలుస్తూంటే నాకూ పిలవాలనిపించి పిలిచాను. ఏం, పిలవకూడదా?"

"మీరు ఆ విధంగా పిలిస్తే ఏమిటో కొత్తగా ఉంది. మీకు అలా పిలవటంలో ఆనందం ఉంటే పోనీ అలాగే పిలవండి."

రేణుక నవ్వింది. "మీరు చాలా మంచి వారు."

"అని మీరు అంటున్నారా?"

"నేను ఒక్కర్తినే కాదు, అందరూ అంటున్నారు.

"ఊహూ, అయితే, మీరు విన్నారా?" నవ్వు దాచుకుంటూ చూశాడు.

"విన్నాను. మీ చల్లని చేతులతో మందులు ఇచ్చి, తియ్యటి మాటలతో రోగుల మనసులోని బాధలను, శ్రమను అక్కడ ఉన్న క్షణం మరిచేలా చేసి, ఆరోగ్యవంతుల్ని చేస్తూన్న మిమ్మల్ని 'మంచి' అననివా రెవరు? భగవంతుడి లాగ మృత్యుముఖంలో ఉన్న వారిని సహితం మరల బతికిస్తున్నారు. ఎప్పుడూ కోపం అంటే ఎరగని శాంతమూర్తులు మరి మంచివారు కారు?"

"అయిందా పొగడ్త? ఇంకా నయం. నన్ను దేవుడే అన్నారు కాదు."

"అన్నా తప్పులేదు. డాక్టరంటే భూమ్మీద దేవుడంతటి వాడు."

"బాగుంది. ఇంతకూ పొగడటం ఎవరి దగ్గర నేర్చుకున్నారు?"

"ఉన్నమాట అన్నాను. ఇందులో పొగడ్త ఎక్కడిది?"

"రేణుకా! డాక్టరైన తరవాత కోపం, చిరాకు పెట్టుకుంటే ఎలాగ? వాటికి డిగ్రీ పుచ్చుకున్న క్షణమే వీడ్కోలు ఇవ్వాలి. అసలే బాధతో, మనసంతా నిరాశా, నిస్పృహలతో నింపుకుని, భగవంతుడి మీద భారంవేసి, అలిసి ఉన్న రోగులకు మొదట కావలిసినది ఆదరణ, ధైర్య వచనాలు. వాళ్లకు ఓదార్పు ఎంతైనా అవసరం. ఓర్పును కోల్పోయి కోపం, చిరాకు వాళ్ల మీద ప్రదర్శిస్తే... మందు కాదు; ఏదీ పనిచేయదు. అది డాక్టర్ ధర్మం అంతే. డాక్టరుగా నేను అంతకంటే ఏం చేస్తున్నాను?"

విప్పారిన నేత్రాలతో రేణుక చూసింది.

"ఏమిటి, అలా చూస్తున్నారు?"

రేణుక కంగారుగా దృష్టి మరల్చింది.

"కోపం, తాపం, చిరాకు పెట్టుకుంటే అసలు పేషంట్లు వస్తారా? ప్రైవేటు డిస్పెన్సరీ కూడాను, నా పని గోవిందానే" నవ్వాడు. "ఇప్పుడు చెప్పండి మీరు అన్నంత గొప్పవాడినా?"

"మీలో ప్రత్యేకత ఉంది."

"మీరుమాత్రం చాలా ఓర్పుతో రోగులను చూడటం లేదు? ఎందులో తీసిపోయారు? క్రిపుల్డ్ పీపుల్‌ను చూస్తే మరీ బాధగా ఉంటుంది. వాళ్లకు క్యూర్ చేయటం ఒక విధంగా కష్టం. హెరిడిటీ వలన చెవుడు అవీ కలిగితే అసలు క్యూర్ అవదు. వాళ్ల మనసు మరీ సున్నిత మయినది. ఒకరికి భారంగా ఉండకూడదు అనుకుంటారు. ఇన్‌ఫీరియారిటీగా ఫీల్ అవుతూంటారు. వాళ్లకి ఆ విధమైన ఆలోచన ఏ క్షణంలోనూ రానివ్వకూడదు." ఎటో చూస్తూ చెప్పాడు.

గోపాల్ చెప్పినట్టే చేస్తూ, అతనికి ఎంతో సహాయంగా ఉంది రేణుక. ఎంతటి పనైనా, చురుకుగా చేసే రేణుక సహాయంతో గోపాల్ తేలికగా చేయగలుగు

(తరువాయి 152 వ పేజీలో)



తున్నాడు. రేణుకలోని తెలివితేటలు, పని నేర్పు అతనిని ఆకర్షించాయి. ఆమె వదనంలో కొత్తగా వెలుగుతున్న కాంతులతోబాటు, ఉత్సాహం, అమాయికత్వం చూసిన గోపాల్ మనసు అభిమానంతో నిండింది. ఎవరికి, ఏ టైమ్‌లో, ఏం కావాలో అన్నీ సమకూర్చి, డిస్పెన్సరీ అంతా తనే అయి ఎప్పుడూ అక్కడే ఉంటున్న రేణుకను చూసి ఆశ్చర్యపడ్డాడు. క్షణమైనా విశ్రాంతి తీసుకోని రేణుకకు, వారి సేవలోనే శాంతి కలుగుతూందని తెలుసుకోలేకపోయాడు. 'నిరాశా, నిస్పృహలతో ఉన్న రేణుకలో ఇంత నేర్పు ఉందా?' అనుకున్నాడు. ప్రకృతి, పరిసరాలు మానవులమీద తమ ప్రభావం చూపుతాయి. ఎంత తెలివితేటలున్నా పరిస్థితులు మందబుద్ధులను చేస్తాయి. మరి మానవులు విధి చేతిలో కీలు బొమ్మలు!

* * *

"రేణూ...

చెయ్యి జారిన వస్తువు దొరికినట్టు రాధిక రెండు చేతులా పట్టుకుంది.

"ఎన్ని దినాలైందే నిన్ను చూసి? అసలు ఇంటికి వస్తున్నావా, ఆ డిస్పెన్సరీని పట్టుకునే కూర్చుంటున్నావా?"

"రాధీ, నిజమే. నిన్ను చూసి చాలా దినాలైంది. భోజనం చేసి వెంటనే వెళ్ళిపోతున్నాను. అందుకని మనం కలవటం లేదు."

"అంత తీరుబడి లేనంత పని ఉందా?"

"అక్కడ ఆ రోగులను చూస్తే కడుపు చెరువవుతుంది. వారికి సేవ చేసినా పుణ్యమే. వాళ్ళ కనులలో ఎంత తృప్తి, ఆనందం తాండవిస్తుందో! ఎంత పని చేసినా తృప్తి ఉన్న నాడు కష్టం అనిపించదు. అంతకన్నా కావలిసినది ఏముంది? పిల్ల సేవ చేస్తూ పొందుతూన్న శాంతి వేరే ఎక్కడ చేస్తే దొరుకుతుంది? ఎక్కడ చేసినా వాళ్ళ దగ్గర దొరికేది మెప్పుకాదు సరికదా, వెక్కిరింతలూ, చీవాట్లూను. పిల్లలో కనబడే తృప్తి కాగడా పెట్టి వెతికినా వేరే ఆఫీసులలో పని చేస్తే కనబడదు. అక్కడ ఎంతో బాగుంది, రాధీ!"

"అయిందా? నన్ను కూడా మరిపించారన్న మాట నీ రోగులు."

"రాధీ!"

వెళ్ళబోయిన రాధికను ఆపింది.

"కోపం వచ్చిందా?"

"ఎందుకు? నీకు శాంతి దొరికేచోటు, ఇష్టే

(143 వ పేజీ తరువాయి).

మనుష్యులు దొరికారుగా! ఎక్కడ బాగుందో అక్కడే ఉండు."

"ఊఁ— రేపటి నుండి సాయంత్రం రోజూ వస్తానుగా! ఉండు మరి. మన ఇద్దరి మధ్యా దూరం పెరిగింది లేను, రాధీ!"

"నిజంగా వస్తావా? ప్రామిస్!" చెయ్యి చాపింది.

"నమ్మకం లేదా?" రాధిక చెయ్యి పట్టుకొని నొక్కింది.

"ఏమో, ఆ శాంతి దూతలు నిన్ను వదలరేమోనని." రేణుక చిన్నగా నవ్వింది.

"ఏమిటి గొడవ?" గోపాల్ వచ్చాడు.

"ఎంత నీ దగ్గర పనికి కుదిరినా, అమ్మాయికి విశ్రాంతి అక్కరలే దనుకున్నావా?"

రాధిక చురుగ్గా చూసింది. గోపాల్ రేణుకను వింతగా చూశాడు.

"అసలు రేణును మనిషనే అనుకున్నావా, లేక మర బొమ్మ అనుకున్నావా? డాక్టరివి కదా, మనిషికి రెస్టు కావాలని తెలియదూ?"

"రాధీ!" రేణుక అయోమయంగా అంది.

"నేను రెస్టు తీసుకోవద్దని అనలేదే. నీతో అలాగని చెప్పారా?" ఎటో చూస్తూ అడిగాడు.

"రేణు చెప్పాలా? నాకు తెలియదూ? ఎప్పుడూ పనే అంటే మనిషి జీవించాలనే!"

"ఏమండీ, రేణుకా! రెస్టింగ్ టైమ్ తీసుకొనమని చెప్పలేదూ?"

"అబ్బే, మీ గురించి నేను ఏం చెప్పలేదు." ఏం చెప్పాలో తెలియక రేణుక అంది.

"అప్పయ్యా! రేణు చెప్పలేదని ముందరే అన్నాను కదా. నీవు డిస్పెన్సరీ ఓపెన్ చేసిన తరవాత ఇన్ని దినాలకు...చూశావుగా ఇదే కలుసుకోవటం అంటే అర్థం ఓవర్ వర్క్ చేయిస్తున్నావని కదూ? ఈ చోట్లో మళ్ళీ ఇన్ని దినాలకు కలిశాము — ఎన్ని దినాలైంది రేణును చూసి!"

"థాంక్ గాడ్, అదా సంగతి! నా మీద పెద్ద రిపోర్ట్ ఏదైనా తయారుచేసి ఇచ్చారేమో అనుకున్నాను."

'నామీద చెప్పేంత కృతఘ్నురాల్ని అనుకున్నారా"

'సారీ, లేక్ ఇట్ ఈజీ. రాధీ నిమ్మళ్ళి మాదక

ఉండలేదట. రేపటినుండి మీరు నైట్ అక్కడ ఉండవద్దు, వచ్చేయండి."

"ఏమిటి, ఆర్డర్ చేస్తున్నావా?"

"ఏం, చేయకూడదా?" నవ్వాడు.

"సాయంత్రం రెండు గంటలు తీసుకుంటాను, చాలు. అక్కడ మళ్ళీ ఇబ్బంది కలుగుతుంది." రేణుక అంది.

"పేషెంట్లు ఎక్కువయ్యారు. ఇంకో నర్సునుకూడా పెట్టుకుందా మనుకుంటున్నాను. ఆమె నైట్ చేస్తుంది. ఏమే, రాధీ, సరేనా? రోజూ ఇద్దరూ కలుసుకోండి కాని, ఈ దీనుణ్ణి మాత్రం తిట్టుకోవద్దు."

గోపాల్ మాటలకు ఇద్దరూ నవ్వారు. సాయంత్రం ముగ్గురూ మరలా పాత చోటులో కులాసాగా గడిపారు.

* * *

గోపాల్ డిస్పెన్సరీని వేరే విశాలమైన ఇంటికి మార్చాడు. అతని చేతిలో అనేక మంది మృత్యుముఖం నుండి బయటపడుతూండటంతో పేషెంట్లు ఎక్కువయ్యారు. గోపాల్‌కు చేతినిండుగా పనితో తీరుబడి లేకపోయింది. ఎంతటి జబ్బులైనా తగ్గుతూండటంతో, కృతజ్ఞతతో ఉన్నవారు డబ్బుల వర్షం కురిపించసాగారు. స్వల్పకాలంలోనే మంచి పేరు, హోదా గడించాడు. కొత్తగా ఇద్దరు నర్సులను అపాయింట్ చేసుకున్నాడు. రేణుకు వాళ్ళు రావటంతో కొంచెం విశ్రాంతి చిక్కింది.

రాధిక రిజల్ట్స్ పడిన పేపర్ చూసి కంగారు పడింది. పేపర్‌లో రిజల్ట్స్ చూడటం అలవాటు పడిన మనస్సైనా, కొంచెం బెదురు కలిగింది. మేడ మీదకు పరుగున వెళ్ళి గది తలుపులు వేసుకుని, వణుకుతున్న చేతులతో పేపర్ తీసింది. తన పిరికితనానికి తనలో నవ్వుకుంది. ఫస్ట్ క్లాస్‌లో తన నెంబర్ కనబడటంతో ఒక్కమారుగా వెయ్యి జ్యోతులు రాధిక వదనంలో వెలిగాయి. అప్రయత్నంగా రాధిక నేత్రాలు నీరు నిండుకుంది. తను పడిన శ్రమకు తగిన ఫలితం దొరికింది. అంతకన్నా శ్రమపడిన మనసుకు కావలసిన దేముంది? ఆనందం కలిగినా, దుఃఖం కలిగినా కన్నులు నీటితో నిండుకుంటాయి, అంటే—సంతోషానికి, దుఃఖానికి అంత దగ్గర సంబంధం ఉందా? చిన్న పాప లాగ ఇల్లంతా చెంగుచెంగుమని తిరిగింది.

"ఏమిటే! మరీ చిన్న పిల్లలాగ, పసిబిడ్డ ననుకుంటున్నావా?" పార్వతమ్మ నవ్వుతూనే మందలించారు.

"కాకపోతే ముసలి దనుకున్నావా? నా బంగారు తల్లి ఎమ్. ఎ. క్లాసులో పాసయింది. మరి ఎంత సంతోషమైన వార్త! నాకే ఉత్సాహం పట్టలేనంతగా ఉంది. మరి దానికి ఉండదూ?"

శివరామయ్యగారు ప్రేమగా కూతురివైపు చూశారు. రాధిక అందంగా నవ్వింది. వెంటనే డిస్పెన్సరీకి ఫోన్ చేసింది.

"హలో, డాక్టర్ గోపాల్ స్పీకింగ్" అన్నాడు.

"అప్పయ్యా! నేను పరీక్ష పాసయ్యాను. క్లాసులో పాసయ్యాను."

"కంగ్రాచ్యులేషన్స్. చాలా మంచి వార్త చెప్పావే!"

"రేణు ఉందా?"

"కనీసం థాంక్స్ అయినా చెప్పలేదు సరికదా, నీ ఫ్రెండ్‌ని గురించి అడుగుతున్నావు."

"మెనీ మెనీ థాంక్స్. చాలా? రేణూను పంపేయ్."



"ఇక్కడ సీరియస్ కేసు ఒకటి ఉంది. అది అయిన తరవాత ఇద్దరం కలిసే వస్తాము. సరేనా? ఫోన్ పెడతాను" అంటూ పెట్టాడు. ఏ చిన్న చప్పుడైనా రేణు వస్తుందేమోనని చూస్తూ కూర్చుంది రాధిక. 'వస్తాము' అన్న వాళ్లు సాయంత్రం వచ్చారు.

"ఇంత త్వరగా వచ్చారేం? అంత త్వరగా నా గురించి పని ముగించి వచ్చారా?" మూతి ముడిచింది.

"మనుషుల ప్రాణాలతో పని! బొమ్మలతో ఆట అనుకున్నావా? ఆపరేషన్ కేసు వచ్చింది. అసలు ఆ మనిషి బతకటం నిజంగా అతని అదృష్టం. భూమి మీద నూకలు ఇంకా తినాలనుంది. ముఖ్యంగా రేణుక చాలా క్విక్‌గా చేస్తూ సహాయపడకపోతే నా శ్రమ అంతా వృథా అయ్యేది."

"అయితే, కేసు సక్సెస్ అను." రాధిక అంది.

"సెంట్ పర్సెంట్, నీ పరీక్ష లాగే" మధురంగా నవ్వాడు.

"మీరు లీవ్ తీసుకుంటారా? పాపం, చాలా శ్రమ పడ్డారు." రేణుకను చూస్తూ అడిగాడు.

"మీకెందుకు? ఆయినా, రాధీతో సంతోషం షేర్ చేయాలి. రేపు వస్తాను."

"ఓ. కే" అని కాఫీ, టిఫిన్ తీసుకుని వెళ్లారు.

"రాధీ, ఫర్దర్ ఏం చేస్తావు?"

"లెక్చరర్ అవనా?" చిలిపిగా నవ్వింది.

"ఏం, నవ్వుతున్నావ్?"

"ఏం లేదు. నాకు ఆ ఊహ రావటంతో నవ్వు వచ్చింది. నిన్నటివరకు విద్యార్థినిగా కూర్చున్న నేను, ఒక్కసారిగా స్టేజిమీద లెక్చరివ్వటం తలపుకు వస్తే నవ్వు వచ్చింది."

రేణుక నవ్వుతూ చూసింది.

"ఎవరైనా సరిగ్గా చెప్పకపోతే నవ్వుకుని అనేక మయిన పేర్లు పెట్టి క్రిటిసైజ్ చేసుకునేవారంకదా? అవన్నీ రిసీవ్ చేసుకొనటానికి రెడీ అవుతూ ఆ పోస్ట్ చేస్తాను అనుకుంటే మరి నవ్వు రాదూ?" కాలేజీ జీవితం తలుచుకుంటూ అంది.

"సరిగ్గా చెప్పకపోతేనేకదా క్రిటిసిజమ్ ఎదు రయ్యేది? బాగా చెప్పి మెప్పు పొందు."

"చాలా తేలికగా చెప్పావే. స్టూడెంట్స్ అంటే తోక లేని కోతులు. ఆ సంగతి మరిచావా? మన పూర్ణిక అను వాళ్లు ఎప్పుడూ మరువరు." రాధిక ఎటో చూస్తూ అంది: "మానవులు ఎవరూ లేని చోటికి వెళ్లాలని ఉంది. ఈ సొసైటీ నుండి దూరం అవ్వాలని ఉంది."

రేణుక వింతగా చూసింది.

"రాధీ! మానవులంటే అంత అసహ్యం ఎందుకు కలిగింది? అసలు మనుషులకు దూరంగా ఉండగలవా? ప్రతి పనిలోనూ, విషయంలోనూ ఏదో విధంగా ఎదటి మనిషి సహాయం మనకు అవసరం ఉంటుంది. అటువంటిది నిర్మానుష్యమైన ప్రదేశంలో ఎలా ఉంటాము? ఆఫ్‌కోర్స్;—పక్షులు, జంతువులు అడవిలో మనుషుల సహాయం లేకనే జీవిస్తుండవచ్చు. కాని, అది మానవులకు అసాధ్యమైనది."

"నిజమే ననుకో. మానవుడు సంఘజీవి. ఒంటరిగా జీవించలేడు. జత ఎప్పుడూ ఉండాలి. మానవుడు పైకి వచ్చే అవకాశం సంఘంలోనే ఉంది. సంఘంలో ఎలా వసన[illegible]వాలో, సభ్యత, సంస్కారం—ఇవి అన్ని తోటి

మారు చూసింది. నవ్వబోయిన రవిని చూసి చటుక్కున దృష్టి మరల్చింది. రాధికలో అనేకమయిన ఆలోచనలు వచ్చి ఒక నిర్ణయానికి తెచ్చాయి. వాళ్లు వెళ్లిన తరవాత శివరామయ్యగారు రాధిక దగ్గరకు వచ్చారు.

"రాధీ, అబ్బాయి బాగున్నాడు కదూ? నీ కంటే తక్కువ చదువైతేనేం, అబ్బాయి బుద్ధిమంతుడు."

'నాకు తెలియనిదా?' అనుకుంది.

"ఏమంటావ్? నా ఫ్రెండ్‌కు బాగా దగ్గరవాళ్లట. పెద్ద ఫ్యాక్టరీ సొంతమేనట."

'అదే అంత మదం ఎక్కించిందని ఎప్పుడో తెలుసు.' కసిగా అనుకుంది.

"ఏమంటావమ్మా, నచ్చినట్టేనా?"

"క్షమించండి, నాన్నా!"

"అంటే..." సగంలోనే ఆపి చూశారు.

"నాకు ఇష్టంలేదు."

"రాధీ!"

"నాకు నచ్చలేదు."

"ఏమిటమ్మా, సరిగ్గా చూశావా? చదువు తక్కువనా?"

"కాదు, నాన్నా, నా కంటే చదువు తక్కువని చిన్న చూపు నాకు లేదు. ఏ ప్రశ్నా అడగకండి."

"కారణం లేకుండా నచ్చలేదు అంటే ఎలాగమ్మా? అతనికి నేను ఏమని చెప్పను?"

'మీ ఇష్టం వచ్చినది చెప్పండి." క్షణం నిలువక మేడమీదకు వెళ్లింది.

నేను తెలుసుకుంటాగా!' అన్నట్టు తండ్రిని చూసి గోపాల్ పైకి వెళ్లాడు.

"రాధీ..." మృదువుగా పిలిచాడు. ఎర్రగానున్న రాధిక వదనం చూసి, "ఏమిటే?" అన్నాడు.

"వాడు ఎవరో తెలుసా?"

"ఎంత లెక్చరర్‌వైనా ఎదటి మనిషిని గౌరవించవే. మన ఇంటికి ఒక గౌరవమైన స్థానంలో వచ్చిన వ్యక్తిని వాడూ వీడూ అంటూ మాట్లాడటం బాగాలేదు. గౌరవం ఇచ్చి..'.'

"ఈ మనిషికా?" వెక్కిరింతగా అంది.

"రాధీ..." అయోమయంగా చూశాడు.

"రవి అంటే ఎవరనుకున్నావ్? రేణుకను బాధించి, షేవ్ చేసిన జెంటిల్‌మన్."

గోపాల్ ఆశ్చర్యంగా చూశాడు.

"ఏం అర్థంకాలేదా? రేణు రిజైన్ చేయటానికి కారణం ఇతనే. దానిని అంత వెక్కిరించి, అవమానించిన మనిషికి నా మనసులో స్థానం ఎప్పటికీ ఉండదు."

"నీలో రంగులు మారినప్పుడే అనుమానం వచ్చింది. సరేలే, ఆ కల్చర్‌లెస్ క్రీచర్‌కు మన ఇంట్లో స్థానం ఎప్పటికీ ఉండదు."

అంతలోనే శివరామయ్యగారు పైకివచ్చారు. గోపాల్ విషయమంతా చెప్పాడు. శివరామయ్యగారు గాఢంగా నిట్టూర్చారు.

"అబ్బాయి బాగున్నాడు." మెల్లగా అన్నారు.

"మెరిసేవన్నీ బంగారం కాదు, నాన్నా!"

"ఒకరి విషయంలో అలాగన్నాడని..."

"ఎదటి మనిషి వ్యక్తిత్వాన్ని గౌరవించలేనప్పుడు ఆతను ఎలాగుంటేనేం, నాన్నా?"

> మార్దవం తొణికిసలాడే వేళల్లో పురుషులు తుపాకీ గుండ్లవలె చాలా దూరం దూసుకు పోగలుగుతారు.
>
> —రిష్టర్

"నచ్చలేదు అని ఎలా చెప్పనమ్మా?"

"అమ్మాయి నచ్చకపోతే నచ్చలేదు అంటూ ఉత్తరమే వ్రాస్తారు కదా, అలాగే ఇదీను."

"రాధీ, డోంట్ బి చైల్డిష్. అమ్మాయికి అబ్బాయి నచ్చలేదు అంటే, మగవాడికి అంతకంటే అవమానం ఏం కావాలి?"

"మీరుకూడా అలాగే అంటారేమిటి? మగవాళ్లు వాళ్ల అభిప్రాయం చెప్పగా లేనిది, ఆడవాళ్లు చెప్పితే తప్పా? అవమానం అంటే ఇద్దరికీ ఒకటికాదా? అందులో కూడా భేదమా? అయినా, ఇందులో అవమానం ఏముంది? ఎంతమందినో చూస్తాము. అందరూ నచ్చుతారా?"

శివరామయ్యగారు పరీక్షగా చూశారు.

"రేణును అంటే ఒకటీ, నన్ను అంటే ఒకటీకాదు. దానిని అంతగా బాధించిన మనిషి—ఛ్ఛీ! వద్దు, నాన్నా!"

"సరే, అలాగే కానియ్యి. నీకు ఇష్టంలేకుండా ఎలా జరుగుతుంది?" అక్కడినుండి వెళ్లారు.

రాధిక తేలికగా నిట్టూర్చింది. సాయంత్రం రేణుక రాగానే జరిగిందంతా చెప్పింది. రేణుక నేత్రాలలో చెప్పలేని అనేక భావాలు కదలాడాయి.

"రేణూ! నాన్నగారు కూడా చూడు అలా గన్నారు. అంటే వాళ్లకైతే ఆత్మాభిమానాలు ఉన్నాయి, మనకు లేవా? 'స్త్రీకి స్వాతంత్ర్యం ఇచ్చాము, సమానంగా చూస్తున్నాము' అంటూ ఇంత ప్రచారం జరుగుతూందే ... ఏదీ సమానత్వం? ఎక్కడ సమానత్వం? స్త్రీ కాదంటే అవమానం. అయితే, అదే వాళ్లు అన్నప్పుడు ఆ అవమానం స్త్రీలకు లేదా?"

"రాధీ! కోపం ఎందుకు? స్వాతంత్ర్యం, సమానత్వం అన్నవి నేతిబీరకాయలో నెయ్యి వంటివి. సేజి లెక్చర్ కైతే అవి చవకగా దొరికిన పదాలు. కాని, నిజ జీవితంలో అవి ఎప్పుడూ జరగవు. ఆ పదాలు ఉపయోగించి ఉపన్యాసా లివ్వటం నేటి నాగరికత—అంతే! పూర్వ కాలంలో కొన్ని ప్రాంతాలలో స్త్రీలకు స్టేటస్ బాగుండేది. ఆస్తి స్త్రీలకే వంశ పారంపర్యంగా వచ్చేది. అంతేకాదు, మతగురువుల స్థానాన్ని కూడా వీళ్లే పారంపర్యంగా పొందేవారు. ఇంటా, బయటా ఉన్నత స్థానాన్ని పొందారు. కాని, ఇప్పుడు ప్రభుత్వ చట్ట ప్రకారం స్త్రీ కూడా పురుషులతోబాటు ఆస్తిలో వాటా తీసుకునే అధికారాన్ని పొందినా, యథార్థంగా వాటా పొందగలుగుతుందా? సమానత్వం అన్న పదాన్ని వాడటం సులభం కాని, అది నిజ జీవితంలో అమలు జరిపే విశాలహృదయం కూడా ఉండవద్దూ? అఫ్‌కోర్స్, ఈనాడు అనేక ఉన్నత పదవులను మన స్త్రీలు పొందగలుగుతున్నా రనుకో! స్త్రీలను సమానంగా చూసే విశాల హృదయం కరువైన మన సంఘం ఆ పదాన్ని మరుస్తేనే మంచిది. మరి స్త్రీలకు స్టేటస్ అలాగుంది."

రేణుక క్షణం మౌనం వహించింది.

"నాన్నగారి మనసు నొప్పించావేమో?"

"..."

"నన్ను ఏదో అన్నాడని..."

"రేణూ..." గట్టిగా అంది.

"నేను, నీవు అనే భేదం నీలో వచ్చిందా? తెలిసి తెలిసి ఆ ఇంటర్‌నేషనల్..."

"పోనీలే, ఆ మేటర్ డ్రాప్ చెయ్." రేణుక తాపీగా అంది.

* *

ఆ రోజు కాలేజీలో రాధిక తన రూమ్‌లో కూర్చుంది.

"మే ఐ కమిన్, మేడమ్?"

"ఎస్, ప్లీజ్ కమిన్" అంటూ తల ఎత్తి రవిని చూసి ఆశ్చర్యపడింది. రాధిక కుర్చీ చూపింది.

"థాంక్స్. మీతో మాట్లాడాలి."

"నిలబడే మాట్లాడుతారా?" ఆటు చూసింది.

"నెవర్‌మైండ్ ఇట్."

"వాట్ ఈజ్ ది మేటర్?"

"ఇది నిజమేనా?"

"ఏది, మీరు రావటమా?"

"అహఁ, అదే మీ నాన్నగారు చెప్పినది."

"వండర్, నాన్నగారు మీతో ఏం చెప్పారో నేను ఏమైనా జోస్యం చూశానా?" క్రింది పెదవిని నొక్కిపట్టుకుని చూసింది.

"హుఁ, మీకు తెలియకుండా ఉంటుందా?"

రాధిక చురుగ్గా చూసింది. "నాన్నగారు మీతో ఎప్పుడైనా అబద్ధం చెప్పారా?"

రవి వదనం అభిమానంతో ఎర్రబడింది.

"కారణం ఏమిటో తెలుసుకొనవచ్చా?"

రాధిక నిర్లక్ష్యంగా చూసింది. "ఏదైనా కావచ్చు."

"మీకంటే చదువులో తక్కువనా?"

"డిగ్రీలతో మనుషుల విలువను కొలవటం నాకు చేతకాదు."

"మరి!" వింతగా చూశాడు. "ఆస్తిలో తక్కువనా, అందంలో తక్కువనా, హోదాలో తక్కువనా?"

"ఆ తక్కువ, ఎక్కువల భేదాలు జీర్ణించుకున్నది మీలో కాని, నాలో కాదు."

"మిస్ రాధికా!" కోపంగా వచ్చాయి మాటలు.

"నాకు చాలా వర్క్ ఉంది." లేచి నిలబడింది.

"వర్క్ ఉన్నది మీకు ఒక్కరికే కాదు."

రాధిక చిరాగ్గా చూసింది. "మీకు చెప్పవలసినదేదో నాన్నగారు చెప్పారు." అసహనంగా అంది.

"నేను ఎందులో తక్కువని షేవ్ చేయదలిచారు? రీజన్ చెప్పవచ్చుగా."

"నాకు నచ్చలేదు. చాలా? షేవ్ చేయటం అంటే ఏమిటి? నేను మీ ఆస్తిని, అందచందాలను నిరసిస్తూ మాట్లాడలేదే. ఆ విధంగా చిన్నచూపు చూస్తూ రేణుకను షేవ్ చేసినది మీరు! ఆస్తి, హోదా, బాహ్య సౌందర్యం ఉండి ఏం లాభం, ఆత్మసౌందర్యం లేనివాడు? నాకు కావలసింది గుణంకాని, మీరు ఊహిస్తున్నవి మాత్రం కాదు. గుడ్‌బై." రాధిక చరచరా అక్కడినుండి వెళ్లింది.

రాధిక ద్వారా విషయమంతా తెలుసుకున్న రేణుక శాంతంగా నిట్టూర్చింది. ఇంకా ఎటువంటి విషయా

లను వినాలో, ఎటువంటి సంఘటనలను ఎదుర్కోవాలో బెదురుగా అనుకుంది.

* * *

ఆరోజు రామారావుగారు కారు దిగి, కంగారుగా డిస్పెన్సరీకిలోకి వెళ్లారు. గోపాల్‌ను చూసి, "నీవు ఈ సహాయం తప్పక చేయాలి. వాడు నీ చేతులలో తప్పక బతుకుతాడని నమ్మకముంది." రెండు చేతులూ పట్టుకుంటూ అన్నారు.

"ఎంతమాట! నా చేతనైనది తప్పక చేస్తాను. ఇంతకు సంగతి ఏమిటి? ఎవరికైనా జబ్బు చేసిందా?" లేచి నిలబడ్డాడు.

"ముందు కూర్చోండి." కుర్చీ చూపాడు.

"ఫర్వాలేదు. రవి...ఆ రోజు ఇంటికి తీసుకువచ్చాను, గుర్తుందా?"

"చెప్పండి."

"వాడికి కారు ఆక్సిడెంట్ అయింది. స్పృహలో లేడు. అసలు బతుకుతాడో, లేదో అనిపిస్తోంది."

"తీసుకువచ్చారా?"

"లేదు. ఒకమారు నాతో రా. కారు ఉంది."

"అంత సీరియస్ అయినప్పుడు తీసుకురాక పోయారా? పదండి" అంటూ వెళ్లి కారు ఎక్కాడు.

పెద్ద ఇంటిముందు కారు ఆగింది. ఆయన వెనకనే త్వరత్వరగా గోపాల్ వెళ్లాడు. మంచం మీద చలనం లేకుండా ఉన్నాడు రవి. చెంపమీద కంకరరాయి లోతుగా దిగినట్టుంది. చేతుల మీద దెబ్బలు తగిలాయి. బట్ట అక్కడక్కడ రక్తంతో తడిసింది. కుడికాలు వాచి ఉంది. మంచం దగ్గిర తల్లి ఏడుస్తూ కూర్చున్నారు. వాళ్ల నాన్న ముకుందంగారు దిగులుగా చూస్తున్నారు.

క్షణం చూసి "డిస్పెన్సరీకి తీసుకురండి" అన్నాడు గోపాల్.

"అబ్బాయికేం అపాయం లేదుకద, తగ్గుతుందా?" ఒక్కగానొక్క కొడుకును ఆ స్థితిలో చూడలేక ఆమె అడిగారు.

"ఫర్వాలేదమ్మా, తగ్గుతుంది" అని రామారావు గారిని రవిని తీసుకు రమ్మని వెళ్లాడు. జాగ్రత్తగా ఆయన రవిని తీసుకువచ్చారు. గోపాల్ బెడ్‌మీద పడుకొబెట్టాడు. కాలును పరీక్ష చేసి, "ఫాక్చరైనట్టుంది, ఎక్స్-రే తీస్తాను" అని అడ్మిట్ చేసుకున్నాడు.

"కొంచెం స్పెషల్‌గా ట్రీట్ చేయాలి. నీ మేలు..."

"అంత మాట అనకండి. మీరు వేరే చెప్పాలా— నేను చేస్తాను."

"నీ చేతులలో పెట్టుతున్నాను. స్పృహ ఎప్పటికి వస్తుందంటావ్?"

"సాయంత్రానికి రావచ్చు."

సాయంత్రం వస్తానని మరీ మరీ చెప్పి ఆయన వెళ్లారు. గోపాల్ రేణుకను చూశాడు. వారి మాటలనే వింటూన్న రేణుక తల వాల్చింది.

"హెల్ప్ చేయగలరా?"

దెబ్బ తిన్నట్టు చూసింది. "అలాగ ఎందుకు అడుగుతున్నారు?"

"మరోలాగ అనుకోకండి. టీజ్ చేసిన వ్యక్తి కదా..." సగంలోనే ఆపి చూశాడు.

"అతను ఎవరైనా కావచ్చు; గుణం ఎటువంటిదైనా కావచ్చు. కాని, ప్రస్తుతం అతను అపాయంలోం ఉన్న పేషెంట్. మనసులో కక్ష పెట్టుకుని నర్సుగా నేను..." రేణుక తడబడింది.

> ఇల్లు అనే చిన్న మాటలో మాహాత్మ్యం ఉంది; దాని పరిధిలోనే మరెక్కడా కానరాని సౌకర్యాలు, సుగుణాలు ఉన్నాయి.
>
> —సౌతే

"బాధపడకండి, మీరు చేయలేరేమో, వేరే నర్సును పిలుద్దామని అన్నాను. అంతే. కమాన్, ముందు ఆ రాయి తీయాలి. స్పృహ సాయంత్రానికి రాకపోతే డేంజర్."

హడావుడిగా ఆపరేషన్ రూముకు అతనిని మార్చాడు. రేణుక బెడ్‌మీద నున్న రవిని చూసింది. పక్కనున్న గోపాల్, "క్విక్" అంటూ హెచ్చరించాడు. రేణుక సహాయంతో ఆపరేట్ చేసి, జాగ్రత్తగా లోతుకు దిగిన రాయిని తీశాడు. తరవాత త్వరత్వరగా కుట్లు వేశాడు. రేణుక వదనం స్వేదబిందువులతో తడిసింది.

"రాయి చాలా లోపలికి దిగింది."

గోపాల్ రేణుక నేత్రాలలో నీటి తెరలను చూశాడు.

"పూర్ ఫెలో! పిటీగా ఉంది కదూ?" పరీక్షగా చూస్తూ అన్నాడు.

రేణుక ఒక మారు చూసి తల వాల్చింది. తరవాత మిగిలిన గాయాలకు డ్రెస్సింగ్ చేసింది. గోపాల్ చెప్పిన ప్రకారం ఇంజక్షన్లు ఇచ్చింది. తరవాత ఎక్స్-రే తీసి చూశాడు. గోపాల్ వదనం వివర్ణమైంది. రేణుక సాలోచనగా చూసింది.

"కాలు తీసేయాలి." రేణుకను చూస్తూ అన్నాడు. రామారావుగారికి రమ్మని ఫోన్ చేశాడు. రామారావుగారు, ముకుందంగారు కంగారుగా వచ్చారు. సంగతి తెలుసుకుని బాధపడ్డారు.

"అయితే, తప్పదంటారా?" ముకుందంగారు అడిగారు.

"వెరీ సారీ. తీసేయాలి. లేకపోతే లాభంలేదు."

"మరి తప్పదంటే అలాగే కానివ్వండి. అబ్బాయి దక్కితే చాలు."

వాళ్ళు వచ్చిన పావుగంటకి రవికి స్పృహ వచ్చింది. బాధగా మూలుగుతూన్న రవిని చూసి మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు. తరవాత ఆపరేషన్ రూముకు తీసుకు వెళ్లాడు.

"రేణుకా, మీరు ఈ దినం నైట్ ఇక్కడే ఉండండి. రవికి ఈ ఇంజక్షను టైముకు చేయాలి." ఇవ్వవలసిన ఇంజక్షన్ బాటిల్స్ చూపాడు. తెలివి వచ్చిన తరవాత కనిపెట్టుకుని ఇవ్వమని టాబ్లెట్స్, కాప్సూల్స్ ఇచ్చాడు.

"ఉదయానికి కొంచెం తేరుకుంటే ఫర్వాలేదు. ఈ రాత్రి గడవాలి. మరీ సీరియస్ కేసు గనక నీకు అప్పజెప్తున్నాను." గోపాల్ అన్నాడు.

"అలాగే" అంది రేణుక. రేణుక టైము ప్రకారం ఇంజక్షన్లు ఇచ్చింది. మూడు గంటల తర్వాత రవికి తెలివి వచ్చింది. కనులు తెరిచిన రవి, సిరంజ్‌లోకి మందు తీస్తూన్న రేణుకను చూశాడు. అయోమయంగా తల పక్కకు తిప్పాడు. ఒకమారు బాధగా మూలిగాడు. అటు చూసిన రేణుక నేత్రాలలో క్షణం సంతోషం తావు చేసుకుంది. మౌనంగా ఇంజక్షన్ ఇచ్చింది.

"నేను ఎక్కడ ఉన్నాను? మీరూ..." సగంలోనే ఆపాడు.

"డాక్టర్ గోపాల్ డిస్పెన్సరీ ఇది. ఇక్కడే నేను నర్సును."

రేణుక జాలిగా చూసింది. "ఎలాగుంది?" మృదువుగా అడిగింది. రవి రెప్పవేయక క్షణం చూశాడు.

అలసిన రేణుక వదనం విభ్రాంతితో భారంగా ఉంది. కనులు కొంచెం ఎర్రగా ఉన్నాయి. ఆ కనులలోని జాలి, మాటలలోని మృదుత్వం గమనించగానే రవి కన్నులు చెమర్చాయి.

"ముందు ఈ మాత్ర వేసుకోండి." టాబ్లెట్ ఇచ్చింది. లేవబోయిన రవికి లేవటానికి సాధ్యపడలేదు. నీరసంగా మూలిగాడు. కాలు కదలబోయి వెంటనే దుప్పటీ తొలగించి చూసుకుని, గట్టిగా రెండు కళ్లూ మూసుకున్నాడు.

"నా కాలు ఏమైంది?" ఆవేశంగా అడిగాడు. అతని కనులనుండి అవిరళంగా కన్నీరు కాలువలు కట్టింది.

"నా కాలు తీసేశారా? నాకు కాలు లేదా? నేను... నేను ... కుంటివాడినా?" రెండు చేతులలో తల పెట్టుకుని తనను మరిచాడు. అతని బాధను చూసిన రేణుక కనులు చెమర్చాయి.

"ముందు ఈ మందు వేసుకోండి" రేణుక అంది.

రవి రేణుకను చూశాడు.

"బాధపడకండి. తప్పనిసరై డాక్టర్ కాలు తీశారు. ఇలా చేయటానికి ఆయన చాలా బాధపడ్డారు. కాలు పోయినా మీరు బ్రతికారు."

పిల్ ఇవ్వబోయింది.

"వద్దు. కుంటికాలుతోనా జీవించటం? అబ్బా..." తల అడ్డంగా తిప్పాడు.

"చూడండి, కాలం కలిసిరానప్పుడు ఇటువంటివి జరుగుతాయి. అంతమాత్రంచేత అలా గమకోవచ్చా? మీ అమ్మ, నాన్నగారు ఎంతగా బెంగపెట్టుకున్నారో! వాళ్లను గురించి, వాళ్లకోసం ఇది వేసుకోండి."

రవి వింతగా చూశాడు.

"చెప్పినట్టు మందు వేసుకుంటే బాధ త్వరగా తగ్గుతుంది. ఊఁ... మరివేసుకోండి."

రేణుక మాటలలోని మృదుత్వం బాధ పొందుతూన్న రవి మనసుకు మెత్తగా తగిలింది. మౌనంగా మాత్ర వేసుకున్నాడు. తరవాత టైము ప్రకారంగా కాప్సూల్స్ ఇచ్చింది.

గోపాల్ తిన్నగా రవి బెడ్ దగ్గిరకు వచ్చాడు. "ఎలాగుంది?" వస్తూనే అడిగాడు. నవ్వటానికి ప్రయత్నించిన రవి నేత్రాలలో నీరు నిండుకుంది. తల ప్రక్కకు తిప్పుకున్నాడు.

"నో, నో, ఏమిటిది? వర్రీ అవకండి." భుజం మీద తట్టాడు. అప్పుడే వచ్చిన తల్లినీ, తండ్రినీ చూసి బాధగా కనులు మూసుకున్నాడు.

"బాబూ, రవీ! ఎలాగుంది? బతికావు—అంతే చాలురా!" ఆమె మాటలలో ఆనందం చోటు చేసుకుంది.

"కుంటివాడిగా బతికానమ్మా." అతని కంఠం జీరబోయింది.

"రవీ!" సున్నితంగా నోరు మూశారు.

"ఎలాగైతేనేం నీవు దక్కావు నాకు. అంతేచాలు." వాత్సల్యంగా అన్నారు. "నీ మీదే ఎన్నో ఆశలు పెట్టు కున్నాను. నీవు లేకపోతే నేను ఉండగలనా? భగవంతుడి దయవలన అపాయం తప్పింది." ఆప్యాయంగా చూస్తూ అన్నారు.

"నా రవిని దక్కించారు. మీ మేలు మరువలేము, బాబూ!" కృతజ్ఞతగా గోపాల్‌ను చూశారు.

"నాదేముంది, అంతా ఆయన అదృష్టం." చిరు నవ్వుతో అన్నాడు గోపాల్.

'అ—దృ—ష్టం నాకా?' సన్నగా గొణుక్కున్నాడు.

"రవీ! కాలు పోతేనేం? కంటి ముందు కనబడు తూంటే చాలురా. అయినా, నీకు ఏం తక్కువని?" కన్నీరు తుడుచుకుంటూన్న ఆమెను చూసిన మిగిలిన ముగ్గురి హృదయాలు అతని మీద జాలితో నిండు కున్నాయి.

కొన్ని దినాలకు రవి తేరుకున్నాడు. చెంపమీద కుట్లు పడిన చోట మాయని మచ్చ ఏర్పడింది. మామూలు కాలుస్థానే క్రచ్చెస్ చోటు చేసుకుంది. అద్దంలో తన వదనాన్ని చూడలేక తల పక్కకు తిప్పు కున్నాడు. ఆ మచ్చ కొట్టవచ్చినట్టు కనబడుతూంది. అప్పుడే వచ్చిన రేణుక అది చూసి నిట్టూర్చింది. మౌనంగా ఇంజక్షన్ ఇచ్చింది.

"ఇంతగా నాకు సేవ చేశారు, నా మీద మీకు కోపం లేదా?"

రేణుక ఒక మారు అతనికేసి చూసింది.

"నిజం చెప్పండి, నా మీద కోపం లేదూ? నన్ను ఎందుకు అంతలాగ..కంటికి రెప్పలాగ కాపాడారు?"

"క్షమించండి. అటువంటిది ఏం లేదు. నా డ్యూటీ అది! చేశాను."

"వద్దు, అలాగ అనవద్దు. మీరూ నన్ను అనండి, కుంటివాడినని—"

"ప్లీజ్, ఆవేశపడకండి. మిమ్మల్ని మీరే నిందించు కుంటారు ఎందుకు? తప్పుకదూ?"

"ఒకప్పుడు మీరు అన్నారు — అది నిజమైంది. ఏదో అన్నాను. అప్పుడు కాని, ఫలితం ఇంత దారుణంగా, క్రూరంగా భవిష్యత్తులో అనుభవిస్తానని ఊహించలేదు. మిస్ రేణుకా! ఎక్స్క్యూజ్ మీ."

"పాస్ట్ ఈజ్ పాస్ట్. అనవసరంగా బాధపడకండి."

"అయితే, నా మీద కోపంలేదా? ఒక్క మారు చెప్పండి."

రేణుక జాలిగా చూసింది. "మీ మీద నాకు కోపం లేదు. చాలా?"

"నిజంగా కోపం లేదా?"

'లేదు' అన్నట్టు తల ఊపింది.

"నన్ను చూస్తే మీకు అసహ్యం కలగలేదూ? మీరు అబద్ధం చెబుతున్నారు."


"అనవసరంగా బాధపడుతున్నారు. మీరంటే నాకు అసహ్యం లేదు, కోపం లేదు. వర్రీ అవకండి."

"ఈ మాట నాకు ఎంత సంతోషాన్ని కలగ జేస్తోందో తెలుసా — ఊహించగలరా?"

రేణుక నిదానంగా చూసింది.

"రేణుకా! మీకు అభ్యంతరం లేకపోతే..."

"లేకపోతే..." వింతగా చూసింది.




"ఒకసారి మిమ్మల్ని చూడటానికి మీ ఇంటికి వచ్చాను. అప్పుడు మీ మనసు ఇంత మెత్తనిదని, మీ మాటలలో ఇంత మాధుర్యం, మృదుత్వం, మెత్తదనం ఉంటాయని నాకు తెలియదు. ఒక విధంగా మూర్ఖంగా ప్రవర్తించాను. మిమ్మల్ని చాలా బాధించాను కదూ?"

రేణుక దీర్ఘంగా నిట్టూర్చింది.

రవి తగ్గుస్థాయిలో అన్నాడు: "గతాన్ని మరువండి."

"ఆ సంగతి ఇప్పుడు ఎందుకు లెండి? అవి తలవటం అనవసరమేమో." ఏటో చూస్తూ అంది.

"మీ చల్లని మాటలతో నన్ను ఆరోగ్యవంతుణ్ణి చేశారు. మీ ప్రవర్తనతో నా మనసువే మార్చారు. మా ఇంట్లో మీరు శాశ్వతస్థానం పొందాలి. మీరు మా ఇంటికి దీపం అవ్వాలి. కాదు, నాకు జీవనజ్యోతి అయి, నా జీవితాన్ని వెలుగుతో నింపండి. ఏమంటారు?"

"క్షమించండి. నాలో ఆ విధమైన ఆలోచనలకు స్థానం ఏనాడో సడలింది."

"అవును, కుంటివాణ్ణి. నేను ఎందుకు లెండి?"

"మనసు పాలవంటిది. పాలవలన ఎంతో ఉపకారం పొందుతాము. కాని, అది విరిగితే-ఎంత ప్రయత్నించినా మరల మామూలు పాలు అవదు. మనసు అంతే. విరిగిన మనసు మళ్లీ అతకదు."

క్షణం అక్కడ నిలవక వెళ్లింది. డిస్చార్జ్ చేయటంతో ముకుందంగారు, రామారావుగారు వచ్చి రవిని తీసుకువెళ్లారు.

* * *

"రేణూ! ఏమిటి ఆలోచిస్తున్నావు?" రాధిక అడిగింది. రేణుక మౌనంగా చూసింది.

"రేణూ!" మరలా పిలిచింది.

"రవి సంగతి తెలుసా?"

"ఏమైంది, నీతో మరలా తగవు పెట్టుకున్నాడా?"

రేణుక జాలిగా నవ్వింది. "లేదు. నీకు చెప్పటం మరిచాను. అయినా, ఎందుకని చెప్పలేదు. తనకు అక్సిడెంట్ అయి చావు తప్పి బతికాడు."

"వాట్! ఎప్పుడు? ఎక్కడ?"

"కారు ఆక్సిడెంట్ అయిందట. రామారావుగారు తీసుకువచ్చారు. కాలు తీసేయవలసివచ్చి తీశారు. చెంపలో కంకరరాయి లోతుకు దిగింది. అబ్బ — అది తీయటం చూస్తూంటే కళ్లు తిరిగాయి. కుట్లు పడ్డాయి."

"ఇప్పుడు అక్కడ ఉన్నాడా?"

"లేదు, ఈ దినమే డిస్చార్జ్ అయ్యాడు. చెంప మీద మాయని పెద్ద మచ్చ, క్రచ్చెస్ చివరకు మిగిలింది." గాఢంగా నిట్టూర్చింది.

"నీవే సేవలు చేశావా?"

"......"

"చేయించుకున్నాడా? ఇప్పటికైనా తగ్గిందా పొగరు?"

"రాధీ! ఆ మనిషిని చూస్తే నీవు ఇలాగ మాట్లాడవు."

"రేణూ!" వింతగా చూసింది.

"అతను ఎటువంటివాడైనా ఆ పరిస్థితిలో చూస్తే అబ్బ, చాలా బాధనిపించింది. సాటి మానవుడు ఏ స్థితిలో ఉంటే అదే భావం మనకూ కలుగుతుంది. ఎదటి మనిషి నవ్వితే మనమూ నవ్వుతాము; ఏడిస్తే మనకూ సానుభూతితో కళ్లు నిండుకుంటాయి. అది సహజం కదా? ఆపదలో ఉన్న ఒక పేషెంటుగా సేవ చేశాను; సానుభూతి చూపాను. కాని, ఆ సమయంలో నాకు మరే విధమయిన భావము కలగలేదు." జరిగిందంతా చెప్పింది.

"పాపం, నీ మీద ఇప్పుడు ఎంత సానుభూతి కలిగింది! తనకు ఆ స్థితి కలిగింది కనక తెలుసు కున్నాడు. ఏం మనిషి, అసలు నోరు ఎలా వచ్చింది అలాగ అడగటానికి? పాపం, నీలోని ఆ మంచితనం ఇంత త్వరగా తెలుసుకున్నాడా? ఏదైనా ఎవరిదాకా వస్తేనేగాని తెలియదు. నిన్ను ఇలాగ అడగటం అన్నయ్యకు తెలుసునా?"

"తెలియదు."

"ఒక మనిషిని మనిషిగా గౌరవించడం తెలిసినవాడు, గౌరవ భావంతో చెలిమి అదే కలిగి వృద్ధి చెందుతుంది. 'నీవు ఎంత?' — అని తేలికచేసి జీవితంలో దెబ్బ తిన్న తరవాత గౌరవం చూపితేమాత్రం వారిమీద తిరిగి గౌరవం ఎలా కలుగుతుంది?"

"ఒక్కొక్కరిదీ ఒక్కొక్క రకమైన మనస్తత్వం. ఒకరు చేసినది తప్పని రిపెంట్ అవుతారు. కాని, కొందరు అసలు పశ్చాత్తాపమే ఎరగరు. అది భగవంతుడు సృష్టించిన సృష్టి. మనం అనుకుని ప్రయోజనం ఏమిటి?"

* * *

ఆ సాయంత్రం రేణుక రాధిక చెప్పిన మాటలు విని ప్రతిమలాగ చూస్తూ కూర్చుంది.

"ఏమంటావ్, అన్నయ్య నీ అభిప్రాయం అడగ మన్నాడు."

రేణుక నోట మాట రాలేదు.

"రేణూ! తనుగా అడగటానికి మొహమాటపడ్డాడు. తనకు నీ వంటే చాలా అభిమానం — తెలుసా?"

"......"

"మాట్లాడవేం, నాతో చెప్పటానికి కూడా సంశయ మేనా?"

"రాధీ, నేనంటే అభిమానిస్తారు; నామీద జాలి ఉంది — కాదనను. అది జాలితో నిండిన అభిమానం. కాని, దానిని మరోవిధంగా భావించి తొందరపడితే, తరవాత ఆ తొందరపాటుకు బాధపడటం తప్పదు. అప్పుడు మనసులో శాంతే కరువవుతుంది. మీ అన్నయ్య జీవితం వర్ధించిన విస్తరి వంటిది. శాంతి సుఖాలతో, ఆనంద సాగరంలో ఎప్పుడూ తేలియాడుతూ ఉండాలి. కాని, అశాంతి ఆయన దరిదాపులకే రాకూడదు."

"లేనివి ఏవో ఊహించుకుంటావు — ఎందుకు? అన్నయ్య మనసు అలాగ మారుతుంది అనుకున్నావా? తనని ఇంకా అర్థంచేసుకోలేదన్న మాట."

"లేదు, బాగా అర్థం చేసుకున్నాను. ముందు ఒక విధమైన ఆవేశంతో ఒక నిర్ణయానికి వచ్చినా, ఇటు వంటి విషయాలలో ఆఖరున చింతించక తప్పదు, రాధీ! కోపం వచ్చిందా?"

"నీ అభిప్రాయం చెప్పావు అంతే. వాట్ ఈజ్ దేర్? కాని, అన్నయ్య ఈ వార్త విని ఎలాగుంటాడో! ఊహించినట్లే జరుగుతుందని ఎదురుచూస్తూం టాడు."

ఏదో అలికిడి అయిన ట్లనిపించి పక్కకు చూశారు. గోపాల్ అక్కడ ఉండటం చూసి రేణుక తడబడింది.

"మీరు... ఇక్కడ ఉన్నారా? అంతా విన్నారా?" కంగారుగా అడిగింది.

గోపాల్ చిన్నగా నవ్వాడు. "విన్నాను. కాని, రేణుకా, నిదానంగా ఆలోచించిన మీదట చేసుకున్న నిర్ణయమే కాని, హేస్టీగా చెప్పిన మాటలు కావు. అభిమానంగా కోరి పొందినప్పుడు తరవాతనైనా బాధ ఎందుకు కలుగుతుంది? ఆలోచించండి."

"నా జీవితం ఒక సరళ రేఖ వంటిది. అది సన్నగా ఎంత దూరమైనా, ఎంతటి అగాథాలు ఎదురైనా అలాగే సాగిపోతుంది. చిన్నతనం నుండి ఆవిధమైన వాతా వరణానికి అలవాటు పడింది. దానికి వేరొక రేఖతో ఎన్నటికీ కలిసే శక్తి లేదు: కలియలేదు. అది ఆ రేఖ గుణం — అంతే."

గోపాల్ ఆశ్చర్యంగా చూశాడు.

"మీరంటే గౌరవం నాకు అభివృద్ధి చెందుతుంది కాని, తరగదు. మిమ్మల్ని చిన్నబరుస్తున్నాననిమాత్రం ఏ పరిస్థితిలోనూ దయచేసి అనుకోవద్దు. మీరు జీవితంలో ఉన్నత పథంలో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను. పుట్టినందుకు ఒకరికి భారంగా లేకుండా నిలబడే శక్తి భగవంతుడు ప్రసా దించాడు. ఈమాత్రం నిలబడటానికి ఆధారం మీరు కల్పించారు. ఇలాగ ఉండగలిగితే అంతే చాలు! వేరే ఏ కోరికా నాకు లేదు. ఆ రోగులకు సేవచేస్తూ, ఏదో విధంగా సాటి మానవులకు ఉపకారం చేయగలుగు తున్నాను అన్న తృప్తి చాలు." మందస్వరంతో అంది.

గోపాల్ గాఢంగా నిట్టూర్చాడు. "మీకు కోపం వచ్చిందా?"

రేణుక గొంతు సున్నితంగా ఉంది. "అంత సంకుచిత హృదయ అనుకున్నారా రేణుక?"

రేణుక ఏ భావం లేకుండా చూసింది.

"లేదు. అంత మాట అంటానా?"

"మీ మాటలు మీ మనస్సు ఎంత దెబ్బ తిని విరిగిందో తెలుపుతూంది. అటువంటి నిర్ణయం సాధారణంగా రాదు. వచ్చినట్లైతే ఇక ఎంతటి శక్తి ఎదురైనా మారదు. మీ మీద ఏమాత్రం కోపం లేదు. మీకు నా డిస్పెన్సరీలో స్థానం ఎప్పుడూ తప్పక ఉంటుంది." స్థిరంగా అన్నాడు.

"మీది మంచి మనసని, మీరు విశాల హృదయు లని నాకు తెలుసును. మీ మేలు మరువలేను." చేతులు జోడించింది. రేణుక నేత్రాలు తృప్తితో మెరిశాయి. ★


# పురుషుల అవసరాలు తీరుటకు
# ఒకాసా






ఒకాసా పురుషులు సఫలజీవితమును జీవించుటకు శక్తిని యిస్తుంది. అకాలంగ వయస్సు చెల్లడం అరికట్టి, ఆరోగ్యమును మెఱుగు, అన్నిటికంటె ముఖ్యంగ, యౌవన వీర్యమును, సత్తువను తిరిగి యిస్తుంది. లక్షలాది ప్రజలు ప్రపంచమంతటా ఒకాసా, అధునిక టానిక్ — రెస్టోరేటివ్ బిళ్ళలు ఉపయోగిస్తున్నారు. ఒకాసా, పురుషులకు, స్త్రీలకు వేఱువేఱుగా లభిస్తాయి.

ఒకాసా - హార్మో - ఫార్మా.లి. లండన్ - బెర్లిన్ ఉత్పత్తి

కెమిస్టులందరివద్ద, దొరుకుతాయి: లేక మాకు వ్రాయండి.

**OKASA CO. PVT. LTD.** P. O. BOX 396, BOMBAY-1.